సాక్షి 24|7

శ్రీకాకుళం

ఆదివారం 7-1-2018

ఇలా ఉంటే ఎలా?

- ట్రిపుల్ ఐటీని పరిశీలించిన చాన్సలర్ రాజ్‌రెడ్డి
- ఏర్పాట్లు, వసతులపై తీవ్ర అసంతృప్తి
- పరిస్థితి ఇంతదారుణంగా ఉంటే తరగతుల నిర్వహణ ఎలా సాధ్యమని అనుమానం
- చాన్సలర్ వ్యాఖ్యల బట్టి ఈ విద్యా సంవత్సరం ట్రిపుల్ ఐటీ షిఫ్టింగ్ లేనట్టే!

2లో ▶



తరగతి గది నిర్వహణపై సూచనలు ఇస్తున్న రాజ్‌రెడ్డి

- అమాంతం పెరిగిన ఇనుము ధర
- టన్నుపై రూ.10 వేలు భారం
- సిమెంటుదీ అదే పరిస్థితి
- బస్తాపై రూ.30 పెరిగిన వైనం
- పెరిగిన ధరలతో నిలిచిన నిర్మాణాలు
- పనుల్లేక ఆందోళన చెందుతున్న కార్మికులు
- పండుగ వేళ చేతిలో డబ్బు లేక విలవిల

నిర్మాణాలకు ధరల సెగ!

గృహ, భవన నిర్మాణాలకు ధరల సెగ తగిలింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్నట్టు కనిపించిన నిర్మాణ సామగ్రి ధరలు కొద్ది రోజులుగా అమాంతంగా పెరిగాయి. దీంతో నిర్మాణదారులు పనులను నిలిపివేశారు. ఇనుముపై టన్నుకు రూ. పది వేలు, సిమెంటు బస్తాపై 30 రూపాయలు పెరగడంతో పనులు చేపట్టేందుకు ఎవరూ సాహసం చేయడం లేదు. ఈ పరిస్థితి కార్మికులపై ప్రభావం చూపింది. సంక్రాంతి పండుగ రోజుల్లో పనులు లేకపోవడంతో ఉపాధికి దూరమవుతున్నారు. చేతిలో డబ్బుల్లేక అల్లాడిపోతున్నారు



నరసన్నపేటలో నిలిచిన ఇంటి నిర్మాణం

నరసన్నపేట:

జిల్లాలో వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షం జీవనాధారంగా ఉన్న నిర్మాణ రంగం కుదేలవుతోంది. గడిచిన రెండు, మూడు నెలలుగా నిర్మాణాలు మందగించాయి. దీంతో చేతినిండా పనిలేక వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటుక కొరతతో ఇప్పటి వరకూ నిర్మాణాలు వేగం అందుకోలేదు. ప్రస్తుతం ఈ సమస్య కొంత తీరింది. దీంతో నిర్మాణ పనులు వేగం పెంచుదామని నిర్మాణదారులు సిద్ధమవుతున్న

- మిగతా 2లో ▶

ఇలా ఉంటే ఎలా?


విద్యార్థులకు కల్పించాల్సిన వసతులపై అధికారులతో చర్చిస్తున్న చాన్సలర్ రాజ్ రెడ్డి

ఎచ్చెర్ల క్యాంపస్:

శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఏర్పాట్లు, వసతిపై ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఇంతదారుణంగా ఉంటే.. ఇక్కడ తరగతుల నిర్వహణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ట్రిపుల్ ఐటీని రాష్ట్ర చాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజ్‌రెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి.రామచంద్రరాజు, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ వేంకటేశ్వరరావు, ప్రొఫెసర్ వి.వెంకయ్యలతో కూడిన బృందం శనివారం పరిశీలించింది. ప్రస్తుతం స్థానిక విద్యాసంస్థలో తరగతుల నిర్వహణకు కావాల్సిన మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా బృందం ఆరా తీసింది. తరగతి గదులు, క్లాసుల నిర్వహణ విధానం, మెస్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, వసతి గృహం, ప్రస్తుతం చేపడుతున్న భవన, ఇతర నిర్మాణాలను చాన్సలర్ పరిశీలించారు. కనీస ప్రమాణాలు లేకపోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాఉంటే ఇక్కడ తరగతుల నిర్వహణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు కానరావడం లేదని వ్యాఖ్యానించారు.

అధికారుల హడావుడి!

రాష్ట్రస్థాయి అధికారులు ట్రిపుల్ ఐటీకి వస్తారనే సమాచారం తెలుసుకున్న స్థానిక అధికారులు చాలా హడావుడి చేశారు. గత నెల 31న 400 మంది విద్యార్థులను ఇక్కడికి జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరానికి తీసుకొచ్చారు. మూడో తేదీతో శిబిరం ముగిసినప్పటికీ చాన్సలర్ పర్యటన కోసం వారందరినీ ఉంచారు. స్థానిక ప్రజా ప్రతినిధుల అదేశాలకు అనుగుణంగా ఇక్కడ తరగతులు నిర్వహించాలని, సంక్రాంతి తరువాత నూజివీడు నుంచి షిఫ్టింగ్ చేయాలని అధికారులు భావించారు. చాన్సలర్ పర్యటన నేపథ్యంలో ఆయన్ని సంతృప్తి పరచాలని శక్తివంచన లేకుండా ఏర్పాటు చేశారు. అయితే శనివారం నాటి సందర్శనలో ప్రతీ అంశాన్ని భూతద్దంలో చూశారు. కనీసం మరుగుదొడ్లను యాసిడ్‌తో శుభ్రం చేయకపోవడాన్ని సైతం తప్పుబట్టారు. వసతి గృహంలో సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెస్ నిర్వహణ ఇలా ఉంటే ఆహారం కలుషితం కావడానికి అవకాశం ఉంటుందన్నారు. తరగతులు, వసతి గృహం నిర్వహణ ప్రధానమైన సమస్యలుగా ఉన్నాయని తేల్చి చెప్పారు. విద్యా బోధనలో ఇంటర్నెట్ కీలకంగా వివరించారు. వైఫై సౌకర్యం ఉండాలని, స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్ ట్యాప్‌లు వినియోగానికి అనుకూలంగా ఉండాలన్నారు. అవసరమైతే జియో వంటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలని చాన్సలర్ అధికారులకు సూచించారు. జియో వైఫై డ్యాంగిల్స్ ద్వారా నెట్ సౌకర్యం కల్పించవచ్చని కొంతమంది అధ్యాపకులు చెప్పగా.. క్యాంపస్‌లో ప్రత్యేక టవర్ ఉంటేనే సాధ్యం అవుతుందని, అది లేకుంటే ఎలా సాధ్యమని ఎదురు ప్రశ్న వేశారు. అనంతరం లీజుకు తీసుకున్న మిత్రా ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌ను కూడా చాన్సలర్ నేతృత్వంలోని బృందం పరిశీలించింది. అక్కడ ఏర్పాట్లపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు ఇక్కడ తరగతుల నిర్వహణకు అనుకూలంగా మాట్లాడగా, వసతుల్లేకుండా అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు ఎలా సాధ్యమని చాన్సలర్ రాజ్‌రెడ్డి ఎదురు ప్రశ్నించారు.

రూ. 81 కోట్ల నిర్మాణాలపై అసంతృప్తి

మరో పక్క 81 కోట్ల రూపాయలతో చేపడుతున్న నిర్మాణాలపై కూడా బృందం సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వేగం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహాన్ని చాన్సలర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ హరశ్రీరాములు, పూర్వపు డైరెక్టర్ పి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

షిఫ్టింగ్ అసాధ్యం!

ప్రస్తుతం నూజివీడులో జరుగుతున్న శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీని తాజా పరిస్థితుల్లో ఇక్కడకి షిఫ్టు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది. శనివారం చాన్సలర్ చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి మరింత బలాన్ని ఇస్తున్నాయి. జూలై నెలలో మరోసారి ఇక్కడకు వస్తానని చాన్సలర్ చెప్పారంటే.. ఈ ఏడాదికి నూజివీడు నుంచి ట్రిపుల్ ఐటీని శ్రీకాకుళానికి షిఫ్టు చేసే పరిస్థితులు లేనట్టేనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణాలకు ధరల సెగ!

▶మొదటిపేజీ తరువాయి

సమయంలో ఒక్కసారిగా ఇనుము ధర పెరిగింది. మరో వైపు సిమెంట్ లభించని పరిస్థితి నెలకొంది. జిల్లాలో వ్యవసాయం తరువాత అధిక కుటుంబాలు నిర్మాణ రంగం ఆధారంగానే జీవిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదో ఒక విధంగా ఈ రంగం కుదేలు అవుతోంది.

టన్నుకు రూ. 10 వేలు పెరిగిన ఇనుము

నిర్మాణ అవసరాలకు వినియోగించే ఇనుము ధరలు ఒక్కసారిగా పెరిగాయి. 10 రోజుల వ్యవధిలో టన్నుపై రూ. 10 వేలు పెరిగింది. ప్రస్తుతం ధరలు నిలకడగా ఉన్నా మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మన జిల్లాలో అధికంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఇనుమును బాగా వినియోగిస్తారు. దీని ధరలు 10 రోజుల క్రితం మార్కెట్‌లో టన్ను రూ. 43 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 53 వేల నుంచి రూ. 54 వేలు పలుకుతుంది. సాధారణ ఇనుము (ఇన్ గార్డ్) టన్ను రూ. 38 వేల నుంచి రూ. 40 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 47 వేల నుంచి 48 వేల రూపాయలు పలుకుతుంది. 10 రోజుల్లోనే ధరలు పెరగడంతో నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారి భారం పెరగడంతో పనులు చేపట్టేందుకు ముందుకు వెళ్లలేక పోతున్నారు. నరసన్నపేట ప్రాంతంలో రోజుకు 30 టన్నుల వరకూ ఇనుము వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో రోజుకు 350 టన్నుల వరకూ ఇనుము క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు అంచనా. ప్రస్తుతం ఒక్కసారిగా కొనుగోళ్లు నిలిచి పోయాయి.

కొరతతో పెరిగిన సిమెంట్ ధర

ఇనుము ధర పెరుగుదల సమస్య ఒక వైపు వెంటాడుతుండగా.. తాజాగా సిమెంట్ కొరత కనిపిస్తోంది. జనవరి 30 నుంచి సిమెంట్ జిల్లాకు రావడం లేదు. వ్యాపారుల వద్ద ఉన్న నిల్వలు నిండుకున్నాయి. కొందరు డీలర్ల వద్ద నిల్వలు ఉండగా ధర పెంచి విక్రయిస్తున్నారు. దీంతో బస్తా సిమెంట్‌పై నాలుగు రోజుల్లో రూ.


సిమెంట్ బస్తా ఎత్తుతున్న కళాసీ


ఇనుము ఊచలు

30 వరకూ పెరిగింది. వారం రోజుల క్రితం వరకూ బస్తా సిమెంట్ రూ. 290 నుంచి 300 రూపాయలకు లభించేది. ప్రస్తుతం రూ. 340 పలుకుతోంది. ఈ ధరకు కూడా కావాల్సినంత సిమెంట్ లభించిన పరిస్థితి నెలకొంది. ధరను మరింత పెంచేందుకు సిమెంట్ కంపెనీలు సిండికేట్‌గా మారి.. జిల్లాకు సరుకును పంపడంలేదు. ఆమదాలవలస గిడ్డంగుల్లో వేల బస్తాలు ఉన్నా అర్డర్లు కంపెనీల నుంచి రాక పోవడంతో జిల్లాలో కొరత ఏర్పడుతుంది.

ఎన్‌టీఆర్ గృహ నిర్మాణంపై ప్రభావం

జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాల్లో 20 వేల వరకూ ఎన్టీఆర్ గృహ పథకం కింద పక్కా ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్క నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 2,600 ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. సంక్రాంతి అనంతరం లబ్ధిదారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా పెరిగిన ధరలు ముందుకు వెళ్లనీయడంలేదు.

ధరలు అంతుపట్టడం లేదు



డిసెంబర్ రెండో వారం వరకూ ఇనుము ధరలు నిలకడగానే ఉన్నాయి. నెలల తరబడి చిన్న పాటి హెచ్చు తగ్గుల మినహా ధరలు ఒకేలా ఉన్నాయి. డిసెంబర్ మూడో వారం ముగిసిన వెంటనే ధరలు పెరగడం మొదలైంది. మూడు రోజుల్లో టన్నుకు రూ. 10 వేలు పెరిగింది. గత వారం రోజులుగా ఇదే ధర ఉంది. ప్రస్తుతం సిమెంట్ రావడంలేదు. నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు. 30వ తేదీ నుంచి లారీలు రావడంలేదు. సిమెంట్ కొరతగా ఉంది.

– పి.రవిచంద్ర, ఇనుము, సిమెంట్ వ్యాపారి, నరసన్నపేట

నిర్మాణ పనులు నిలిచి పోతున్నాయి



ఇనుము ధరలు పెరగడం, సిమెంట్ లభించక ఎక్కడ పనులు అక్కడే నిలిచి పోతున్నాయి. చేతి నిండా పనులు ఉండాల్సిన రోజుల్లో పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం. నిర్మాణదారులపై కూడా ఆర్థిక భారం అధికంగా ఉంది. గృహ నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలను అరికట్టాలి. ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలి. **– తంగి వెంకటరావు, తాపీ మేస్త్రి**

ఉల్లాసంగా.. ఉత్సాహంగా....

విజయనగరం టౌన్: ఓ వైపు మంచుతెరలతో చలి కుమ్మరించేస్తోంది. అయినా రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఎవ్వరూ చలించడం లేదు. ఆ చల్లని వాతావరణంలో గీతామాధురి... అనుదీప్‌దేవ్‌ల గీతాలు వెచ్చని అనుభూతిని అందించాయి. హుషారైన పాటలు.. అందుకు లయబద్ధంగా సాగిన నృత్యాలు వారిని కదలనివ్వకుండా చేశాయి. రేడియో మిర్చి ఆఫీసర్స్ ఛాయిస్ సంయుక్తంగా శనివారం రాత్రి నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ ఆద్యంతం ఉల్లాసంగా సాగింది.

సినీ నేపథ్య గాయనీ గాయకులు గీతామాధురి, అనుదీప్ దేవ్ ఆలపించిన 'గరుడవేగా' చిత్రంలోని సన్నీలియోన్ నర్తించిన 'డియ్యో..డియ్యో డిస్కులక...' చిరంజీవి నటించిన ఖైదీ నంబర్ 150 సినిమాలో 'అమ్మడూ.. లెట్స్‌డూ కుమ్ముడూ...', గబ్బర్ సింగ్ చిత్రంలోని 'దేకో..దేకో గబ్బర్ సింగ్...', స్పైడర్ చిత్రంలోని 'స్పైడర్...స్పైడర్....', జనతా గ్యారేజ్ నుంచి 'నేను పక్కా లోకల్....' వంటి పాటలకు కుర్రకారు ఉత్సాహంగా స్టెప్పులేశారు. కార్యక్రమానికి కరూర్ వైశ్యాబ్యాంక్, హోండా, లైంలైట్, గో రూరల్ సంస్థలు స్పాన్సర్లుగా వహించగా సాక్షి మీడియా పార్టనర్‌గా వ్యవహరించింది. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని వీక్షించి, ఆనందం వ్యక్తం చేశారు.


గీతామాధురి

కంటైనర్ల ముసుగులో...

- భారీగా గోమాంసం ఎగుమతి?
- జాతీయ రహదారి మీదుగా అక్రమ రవాణా
- పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు



మందస ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న కంటైనర్

మందస:

నిబంధనలకు విరుద్ధంగా గోమాంసం అక్రమంగా రవాణా కొనసాగుతోందని చెప్పడానికి కొన్ని సంఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కంటైనర్లలో ఈ గోమాంసం టన్నుల కొద్దీ ఎగుమతి అవుతోంది. పకడ్బందీ వ్యూహంతో వ్యాపారులు కంటైనర్లకు ఏసీ(ఎయిర్ కండీషనర్)ను బిగించి రవాణా సాగిస్తున్నారు. పోలీసులు, అధికారులు కొన్ని వాహనాలపై దృష్టిసారించకపోవడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. జాతీయ రహదారి(స్వర్ణ చతుర్భుజి) మీదుగా నిత్యం గోమాంసం ఎగుమతి జరుగుతుండగా, అధికారుల దృష్టి పడకపోవడం విచారకరం. కాగా, ఈ వ్యాపారం కొంతమందికి తెలిసే జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాలైన పశ్చిమబెంగాల్ తదితర ప్రాంతాల్లో ఆవులు వధించడానికి ప్రత్యేక పరికరాలున్నట్టు సమాచారం. ఆయా ప్రాంతాల్లో గోవులు వధించి, మాంసంగా తయారు చేసి, చెడిపోకుండా ఉండేందుకు ఏసీలు పెట్టి, కంటైనర్లలో పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్కో కంటైనర్‌లో టన్నుల కొద్దీ మాంసం ఎగుమతి అవుతోంది. అయితే ఇంత పబ్లిక్‌గా ఎలా గోవు మాంసం ఎగుమతి అవుతుందో అంతుపట్టని విషయం. ఒడిశా రాష్ట్రంలో గోమాంసం రవాణాపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ రాష్ట్రాన్ని దాటుకుని, ఆంధ్రప్రదేశ్ మీదుగా వ్యాపారులు మాంసాన్ని తీసుకెళ్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కాగా, కొన్ని ప్రాంతాల్లో మామ్మూళ్లు ముట్టజెప్పడం, దొరికితే స్పాట్‌లో రూ.లక్షలు చేతులు మార్చేసి అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. మందస మండలంలోని జాతీయ రహదారిపై శనివారం వెళ్తున్న కంటైనర్ నుంచి చెడు వాసన రావడంతో కొంతమంది నిలిపివేయడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కంటైనర్ నిలిపిన యువకులు పోలీసులకు సమాచారం ఇస్తారన్న భయంతో వారిపై కంటెయినర్ సిబ్బంది దాడి చేసి, వాహనంతో పరారయ్యారు. అప్పటికే కంటైనర్‌కు సంబంధించిన పత్రాలు యువకులు తీసుకుని, పోలీసులకు అందజేసినట్టు తెలిసింది. ఈలోగా పోలీసులు అప్రమత్తమై, విషయాన్ని జిల్లా వ్యాప్తంగా పోలీసులకు సమాచారం అందించారు. వారంతా ఎక్కడికక్కడే సంబంధిత వాహనం స్వాధీనం కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఈలోగా కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ పరిధిలో గోమాంసంతో వాహనం దొరికిపోయినట్టు తెలియవచ్చింది. ఇదిలావుండగా ఇటీవల ఓ కంటైనర్ గోమాంసంతో జాతీయ రహదారిపై వెళ్తుండగా మందస మండలంలోని కొంతమంది యువకులు గుర్తించి, పట్టుకుని పోలీసులకు అప్పగించినట్టు సమాచారం. అయితే, ఈ వాహనంపై కేసు గాని, గోమాంసం స్వాధీనం గాని జరగలేదని ప్రచారం జరుగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న గోమాంసం అక్రమ వ్యాపారంలో ఎవరెవరి హస్తాలు ఉన్నాయి... అంత రహస్యంగా ఎలా వాహనాలు తరలిపోతున్నాయి... అన్న ప్రశ్నలకు సమాధానం దొరకడంలేదు. ఇటీవల దొరికిన వాహనం కూడా ఎవరు వదిలేశారు.. అనే విషయంపై పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. గోమాంసం అక్రమ వ్యాపారం దందాపై ప్రభుత్వం, పోలీసులు ప్రత్యేక దృష్టిసారిస్తే, మరిన్ని విషయాలు వెలుగుచూస్తాయి.

రైలు కింద పడి విశ్రాంత గ్యాంగ్‌మెన్ మృతి


కిక్కర రాజారావు మృతదేహం

కాశీబుగ్గ:పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి జయరాం చంద్రపురం గ్రామానికి చెందిన కిక్కర రాజారావు (63) అనే వృద్ధుడు శనివారం రైలు కిందపడి మృతిచెందాడు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో గ్యాంగ్‌మెన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఇతడు ఒంటరిగా జీవిస్తున్నాడు. నలుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశాడు. ఇతని భార్య అనారోగ్యం కారణంగా నాలుగేళ్ల కిందట చనిపోయింది. అప్పటి నుంచి ఒంటరితనాన్ని భరించలేక మనోవేదనకు గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు. అయితే రాజారావు పూరి–తిరుపతి రైలుకు ఎదురుగా వచ్చి తలపెట్టేశాడని జీఆర్‌పీ దర్యాప్తు అధికారి కోదండరావు తెలిపారు.

బెజ్జిపురంలో పాన్‌షాపు దగ్ధం


పూర్తిగా కాలిపోయిన ఫ్రిజ్, షాపులో ఉన్న సామాన్లు

లావేరు:బెజ్జిపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన జామి సురేష్ అనే వ్యక్తి పాన్‌షాపు పూర్తిగా దగ్ధమయింది. విద్యుత్ షార్టుసర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చునని బాధితుడు అంటున్నాడు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెజ్జిపురం గ్రామానికి చెందిన సురేష్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పాన్‌షాపు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి 10 గంటలకు షాపు మూసివేసి ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి వేళ షాపులో విద్యుత్ షార్టుసర్క్యూట్ కావడంతో ఫ్రిజ్‌తో పాటు సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. శనివారం ఉదయం షాపు తీయడానికి సురేష్ వెళ్లగా లోపలి నుంచి పొగలు రావడంతో ఆందోళన చెందాడు. షాపు తెరిచి చూడగా షాపులో ఉన్న సామాన్లు అన్ని దగ్ధమయ్యాయి. ఆస్తి నష్టం సుమారు రూ. 2 లక్షలు ఉంటుందని అంచనా. నష్టపోయిన తనకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ఐదుగురిపై కేసు నమోదు

భామిని:వివాహితపై అసభ్యకరంగా ప్రవర్తించి, దాడిచేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేశామని బత్తిలి ఎస్సై ఎం.ముకుందరావు శనివారం తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తామన్నారు. భామిని మండలం సతివాడకు చెందిన వివాహిత పతివాడ పగడాలమ్మపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎంపీటీసీ ప్రతినిధి పిన్నింటి శ్రీకాంత్, పిన్నింటి సంజీవరావుతో పాటు ఐదుగురు సభ్యులు దాడి చేశారని బాధితురాలు బుధవారం బత్తిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్థల వివాదంలో తనపై దాడి చేశారని పేర్కొంది. అయితే అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. అయితే పోలీసుల తీరును నిరసించి వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి పాశర్ల రామారావు, సతివాడ సర్పంచ్ పాత్రుకొండ రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకు పోలీసులు దిగివచ్చారు. ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్టు బత్తిలి ఎస్సై తెలిపారు.

చలి తీవ్రతకు వృద్ధుడు మృతి

సంతకవిటి:మందరాడ గ్రామానికి చెందిన కొణపల పార్వతీశం(62) అనే వృద్ధుడు చలి తీవ్రత తట్టుకోలేక మృతిచెందాడు. ఈ నెల 5వ తేదీ వరకూ ఆరోగ్యంగా ఉన్న ఈయన శనివారం తెల్లవారుజామున మృతిచెందినట్టు కుటుంబీకులు తెలిపారు. ఈయన సామాజిక పింఛన్ అందుకునేందుకు ఈ నెల 5న మందరాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్దకు వెళ్లాడు. అయితే జన్మభూమి–మాఊరు కార్యక్రమం వరకూ పింఛన్‌ల పంపిణీ నిలుపుదలచేయడంతో ఇతనికి పింఛన్ అందలేదు. ఈలోగానే ఈయన మృతిచెందాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన మృతితో కుటుంబీకులు బోరున విలపిస్తున్నారు.

5200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం


స్వాధీనం చేసుకున్న సారా తయారీ సామగ్రితో అధికారులు, సిబ్బంది

మెళియాపుట్టి:

మండలంలో పలు గ్రామాల్లో ఎక్సైజ్ సిబ్బంది శనివారం దాడులు నిర్వహించి 5200 లీటర్ల బెల్లం ఊట, 100 లీటర్ల సారాను ధ్వంసం చేశారు. విజయవాడ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్టు పాతపట్నం ఎక్సైజ్ ఎస్‌ఐ పాపారావు తెలిపారు. ఎర్రమానుగూడలో 1600 లీటర్ల బెల్లం ఊట, 30 లీటర్ల నాటు సారాను, పాతర్లోవలో 1900 లీటర్ల బెల్లం ఊట, 45 లీటర్ల సారాను, నేరడిలోవలో 1700 లీటర్ల బెల్లం ఊట, 25 లీటర్ల సారాను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, నరసన్నపేట ఎక్సైజ్ సీఐలు, సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారని తెలిపారు.

బైక్ తప్పించబోయి...

- అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లిన తుఫాన్ వాహనం
- నలుగురికి గాయాలు


రోడ్డు పక్క చెరువులోకి దూసుకెళ్లిన తుఫాన్ వాహనం

నరసన్నపేట:

జాతీయ రహదారిపై మండలంలో సత్యవరం కూడలి వద్ద మందస వెళుతున్న తుఫాన్ వాహనం అదుపు తప్పి రోడ్డుకు ఆనుకొని ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. దీంట్లో 15 మంది ప్రయాణిస్తుండగా నలుగురికి గాయాలయ్యాయి. శనివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ప్రమాదంలో విజయలక్ష్మి బెహరా, తున్ని బెహరా, రఘునాథ్, సంతోష్‌కు గాయాలయ్యాయి. వీరిని పోలీస్ పెట్రోలింగ్ వాహన సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. 108కి ఫోన్ చేసినా వచ్చేసరికి జాప్యం కావడంతో పోలీసు సిబ్బంది తమ వాహనంలో క్షతగాత్రులను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మందస మండలంలో హంసరాలీకి చెందిన 15 మంది విశాఖపట్నంలోని విశాఖ నగర పరిసరాల్లో పుణ్య క్షేత్రాలు సందర్శనకు తుఫాన్ వాహనంలో శుక్రవారం బయలుదేరారు. శనివారం ఉదయం సింహాద్రప్పన్నను దర్శనం చేసుకొని, కైలాసగిరి సందర్శించి స్వగ్రామంకు వెళుతున్నప్పుడు సత్యవరం కూడలి వద్దకు వచ్చే సరికి ఒక ద్విచక్ర వాహనం అడ్డుగా వచ్చింది. దానిని తప్పించబోయి అదుపు తప్పడంతో రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. ప్రమాదం నుంచి బయటపడ్డ వారు తమకు సింహాచలేసుడే రక్షించాడని అన్నారు. ప్రమాదంపై నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

యువకుడిపై అడవిపంది దాడి


అడవిపంది దాడిలో గాయపడిన దుర్యోధన

మందస:మండలంలోని బుడార్సింగి పంచాయతీ పెడంగో గ్రామానికి చెందిన మజ్జి దుర్యోధన(21) అనే యువకుడిపై శనివారం ఉదయం అడవి పంది దాడి చేసి, తీవ్రంగా గాయపరిచింది. ఉదయాన్నే పొలానికి వెళ్లిన దుర్యోధనపై అడవిపంది దాడిచేసింది. ఎడమకాలు తొడ భాగంలో ఓ ముక్కను తినేసింది. బాధితుడు కేకలు వేయడంతో గ్రామస్తులు చేరుకుని ఆ పందిని తరిమివేశారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని 108లో పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివరాలు

	సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం		సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం
విజయవాడ	3090	ఉ. 7.20 గం.లు	విజయవాడ	3055	సా. 4.45 గం.లు
విజయవాడ	3079	ఉ. 8.15 గం.లు	భద్రాచలం	3077	రా. 6.30 గం.ల
అమలాపురం	3103	ఉ. 9.00 గం.లు	ఒంగోలు	1900	రా. 7.00 గం.లకు
రాజమండ్రి	3105	ఉ. 9.45 గం.లు	విజయవాడ	2983	రా. 8.15 గం.లకు
రావులపాలెం	3085	ఉ. 10.15 గం.లు	విజయవాడ	3050	రా. 8.30 గం.లకు
రాజమండ్రి	3094	ఉ. 10.45 గం.లు	రాజమండ్రి	3098	రా. 9.15 గం.లకు
విజయవాడ	3048	ఉ. 11.45 గం.లు	అమలాపురం	3096	రా. 9.45 గం.లకు
రాజమండ్రి	3092	మ. 12.30 గం.లు	రాజమండ్రి	2808	రా.10.10 గం.లకు
హైదరాబాదు	2974	మ. 2.00 గం.లు	విజయవాడ	3088	రా.10.15 గం.లకు
విజయవాడ	3074	మ. 3.45 గం.లు	రామచంద్రాపురం	2858	రా. 1.00 గం.లకు
మనుగూరు	64352	మ. 4.00 గం.లు	విశాఖపట్టణం	నాన్‌స్టాప్	ప్రతి 10నిముషాలకు...

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సు సర్వీసుల వివరాలు

శ్రీకాకుళం - విజయవాడకు

- కేవీఆర్ ట్రావెల్స్ – రాత్రి 7.15 నిమిషాలకు
- శాంభవి ట్రావెల్స్ (ఏసీ) – రాత్రి 7.30 నిమిషాలకు

హైదరాబాద్‌కు

- కోమిట్ల ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- కోమిట్ల ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 5.30 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 4.45 నిమిషాలకు
- ఎస్‌వీఆర్ ట్రావెల్స్ – సాయంత్రం 4.30 గంటలకు

ఈ బస్సులన్నీ ఆస్పత్రి జంక్షన్ నుంచి బయలుదేరతాయి.

తిరుమల వివరాలు



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
- సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
- వసంతోత్సవం –ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన మంత్రపుష్పం, బాల భోగం, నిత్యపూజలు, స్వామివారికి విశేష పుష్పలంకరణ.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ. • మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రత్యేక దర్శనం. • 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. • స్వామివారి పంచాయతన దేవతలకు విశేష అర్చనలు, సేవలు. • మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. • 12.30 గంటలకు మహారాజభోగం. • నవగ్రహ మండపంలో సూర్యునికి ప్రత్యేక పూజలు, స్వామివారి సనాతన దేవతలను విశేష అర్చనలు.
- 2 గంటల నుంచి ప్రదక్షిణలకు అనుమతి.
- సాయంత్రం 6 గంటలకు మంగళహారతి.
- రాత్రి 7 గంటలకు ఏకాంత సేవ.
- 8 గంటలకు పవళింపుసేవ.
- ఆదివారం ఆర్జిత సేవలు ఉండవు.

శ్రీముఖలింగం పూజలు



- శ్రీముఖలింగేశ్వరునికి ఆదివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం.
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. • 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.


సింహాచలం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం • మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు • రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చ నకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం...



- శ్రీకూర్మనాథాలయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోదిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,760–00
బంగారం(22సి. 10గ్రా.)	28,200–00
వెండి (కిలో)	39,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 400.00
విజయనగరం	రూ. 404.00
శ్రీకాకుళం	రూ. 404.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
28.8°	14.4°

నేడు: తేలికపాటి గాలులు వీస్తాయి. ఉదయం చలిగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 29డి. కనిష్టం: 15డి.

రేపు : బలమైన గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్న పొడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం 27డి. కనిష్టం: 13డి.

మంగళవారం: గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్నం పొడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 18డి. కనిష్టం : 14డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.12.30	ప్రాపర్టీ ప్లస్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.00	రీజనల్ న్యూస్
సా.06.30	న్యూస్ ఫీచర్
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

Smart City • Special



సిక్కోలు వాసుల ఆతిథ్యాన్ని, అభిమానాన్ని ఆటగాళ్లు తెగ మెచ్చుకుంటున్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన వారు సిక్కోలు వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆటతో పాటు మాటలను కూడా కలిపారు. ఇక్కడ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని అంటున్నారు. ఆటగాళ్ల అనుభవాలు వారి మాటల్లోనే..

– శ్రీకాకుళం న్యూకాలనీ

సిక్కోలు సూపర్



- సిక్కోలు వాసులు ఆదరిస్తున్నారని కితాబిస్తున్న వివిధ జిల్లాల క్రీడాకారులు
- జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా గడుపుతున్న మాస్టర్స్



కోలాహలం నడుమ ముందడుగు వేస్తున్న వృద్ధ అథ్లెట్

చాలా సంతోషంగా ఉంది..



నేను విజయ నగరం నుంచి వచ్చాను. హెడ్ కానిస్టేబుల్‌గా చేస్తున్నాను. శ్రీకాకుళం జనాల ఆతిథ్యం చాలా బాగుంది. ఇక్కడి ప్రజలు ఏ కార్యక్రమానికైనా ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తారని తెలుసు. అంచనాలకు తగ్గట్టే ఉంది.

– సీహెచ్‌వీ రమణ(రొబట్), విజయనగరం

తొమ్మిదేళ్ల నుంచి..



మేం విశాఖలోని అక్కయ్యపాలెంలో ఉంటాం. పోర్ట్‌ట్రస్ట్‌లో ఉద్యోగం చేస్తున్నాను. గత తొమ్మిదేళ్ల నుంచి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో దిగుతున్నాను. లాంగ్‌జంప్, జావెలిన్‌త్రో, పోల్‌వాల్ట్‌లో దిగుతున్నాను. శ్రీకాకుళం చాలా బావుంది. స్థానికులు ఆదరిస్తున్నారు.

– వరహగిరి శ్రీరంగ, విశాఖపట్నం

ఆతిథ్యం బావుంది..



తూర్పుగోదావరి జిల్లా గుడార గుంట నుంచి వచ్చాను. శ్రీకాకుళంలో ఆతిథ్యం చాలా బావుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెట్స్ పోటీల్లో పాల్గొన్నాను. 100, 200మీటర్ల రన్నింగ్‌లో పాల్గొంటున్నాను.

– పెద్దపాటి రామకృష్ణ, తూర్పుగోదావరి

ఏర్పాట్లు బాగున్నాయి..



నేను సీఆర్‌పీఎఫ్ మాజీ ఉద్యోగిని. గుడివాడ నుంచి వచ్చాను. ఇప్పటికే 1500మీటర్లలో బంగారు పతకం సాధించాను. గత పదేళ్లుగా ఆడుతున్నాను. ఇంతటి ఏర్పాట్లు మరే జిల్లాలోను చేయలేదు. చాలా సంతోషం.

– జీపీ చౌదరి, కృష్ణా జిల్లా

శ్రీకాకుళం రావడం ఇదే తొలిసారి..



శ్రీకాకుళం జిల్లా రావడం ఇదే తొలిసారి. శ్రీకాకుళం ఆతిథ్యం, ఆదరణ చాలా బావుంది. మరే జిల్లాలోనూ జనాలు ఇంతలా ఆదరించలేదు. గత కొన్నేళ్లుగా ఈ పోటీల్లో దిగుతున్నాం. మా ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ నుంచి చాలా మంది వచ్చాం.

– ఎం.శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా

పోటీల్లో దిగడం ఇదే తొలిసారి..

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. పోటీల్లో దిగుతుంటే చాలా ఆనందంగా ఉంది. ఇందు కోసం కొద్దిరోజులుగా శ్రమించాను. ప్రాక్టీస్ చేశాను. 800మీటర్ల రజతం, 5కే రన్‌లో కాంస్య పతకం సాధించాను.

– జె.నాగమణి, గుంటూరు జిల్లా

ట్రాక్ బాగుండాల్సింది..



శ్రీకాకుళం జిల్లా తొలిసారిగా వచ్చాను. ఇక్కడ చూడదగ్గ ప్రదేశాలు ఉన్నాయని మాకు తెలుసు. కానీ వెళ్లడానికి సమయం సరిపోలేదు. ఏర్పాట్లన్నీ బావున్నాయి. అయితే రన్నింగ్ ట్రాక్ మెరుగుచేసి ఉంటే మరింత బావుండేది.

– నీలం బండారి, కర్నూలు జిల్లా

రెండు దశాబ్దాలుగా



గత రెండు దశాబ్దాలుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఆడుతూనే ఉన్నాను. అవనిగడ్డ నుంచి వచ్చాను. నేను రిటైర్డ్ ఏపీఎస్పీ ఆర్ఎస్సైని. 80 ఏళ్ల విభాగంలో 10కేఎం రన్‌తోపా 400, 800, 1500మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధిస్తూనే ఉన్నాను.

– చింత రామస్వామి, కృష్ణా జిల్లా

జిల్లాకు గర్వకారణం..

జిల్లాలో తొలిసారిగా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు జరుగుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది వరకు మాస్టర్స్ హాజరుకావడం శుభపరిణామం. జిల్లాకు ఎంతో గర్వకారణం. వే ఫౌండేషన్, జిల్లా సంఘం ఆధ్వర్యంలో మెరుగైన సదుపాయాలు, ఏర్పాట్లు చేస్తున్నాం.

– పాలకొండ అప్పారావు, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు, మీట్ నిర్వహణ ప్రతినిధి

'మహా పాదయాత్రను విజయవంతం చేయండి'

శ్రీకాకుళం సిటీ: పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు డోల జగన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఇందిరా విజ్ఞాన భవన్‌లో మహాపాదయాత్రను సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి మహాపాదయాత్రను పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 9న పశ్చిమగోదావరి జిల్లా గోదావరి జిల్లా ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం దీక్షను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

భక్తితో అధ్యయనోత్సవం

గార: ముక్కోటి ఏకాదశి నుంచి 10 రోజుల పాటు జరుగుతున్న శ్రీకూర్మనాథాలయంలో అధ్యయనోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. శనివారం కూర్మనాథాలయంలో అధ్యయనోత్సవంలో భాగంగా స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు మాట్లాడుతూ దేవాలయంలో తెలిసీ, తెలియక జరిగిన దోషాలు తొలగించేందుకు నమ్మాళ్వార్ పరంపరోత్సవం జరుగుతుందన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు తిరువీధి, అనంతరం సేవా కాలం నిర్వహణ జరుగుతుందన్నారు. నమ్మాళ్వార్ తన జీవితకాలమంతా పెరుమాళ్ కోసం కీర్తనలు ఆలపరించారని పేర్కొన్నారు. ప్రతీ రోజూ నాలుగు వేల పాశురాలు పారాయణ జరుగుతుందన్నారు.

విద్యార్థులకు మోడల్ పుస్తకాల పంపిణీ

శ్రీకాకుళం సిటీ: నగరంలో పీఎస్ఎన్ఎంహెచ్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడే మోడల్ పేపర్స్, పుస్తకాలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యువనేత చౌదరి సతీష్ అందజేశారు. విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకరరావు, ఉపాధ్యాయులు సీహెచ్ వి.రాధాకృష్ణవేణి, పి.జీవరత్నం, పి.రమన కుమారి, పి.భాగ్యలక్ష్మి, టి.శ్రీపూర్ణిమ, ఈ.గౌరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో రెడ్‌క్రాస్ విస్తృత కార్యక్రమాలు

శ్రీకాకుళం సిటి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చైర్మన్ పి.జగన్మోహన్‌రావు పర్యవేక్షణలో శనివారం రెడ్‌క్రాస్ బృందం నగరంలో ప్రజలకు ప్రథమచికిత్స, అత్యవసర సేవలపై అవగాహన కల్పించారు. పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద సుమారు 150 మంది ప్రజలకు, కార్మికులకు రెడ్‌క్రాస్ సేవలను వివరించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

VUDA PLOTS FOR SALE
Bhogapuram
9355558899
9355777799

VEHICLE SALE

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]


Real Estate

PLOTS FOR SALE



■ **Bashyam Vuda L.P.N0 : 54 Akkivaram** Jn. Near Tagarapuvalasa beside NH-5 Gated. Com. Fully. Developed. 90, 167, 200, sq. (No-Brokers) 95427 33399. [V- 599932]

FLATS FOR SALE



■ శ్రీకాకుళం NH-5 రోడ్, సాయి డెంటల్ కాలేజ్ దగ్గర ఉడా ఎప్రూవల్‌తో హైటెక్ ప్యారడైజ్ గ్రేటెడ్ కమ్యూనిటీ 1 B/R-8,28,000/-, 2 B/R-11,52,000/- ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. బ్యాంకులోన్ కలదు. (Ready to Occupy) సెల్: 9959612342, 9440954867 [S- 614960]

అమ్మబడును, కొనబడును

■ విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలములు అమ్మబడును, కొనబడును. స్థిరాస్తులపై లోన్స్ అధిక మొత్తంలో ఇవ్వబడును. సంప్ర॥ 7036718229 [S - 614859]

COMMERCIAL SPACE FOR SALE

■ **Commercial Property Suitable for** Hotel & Service Apartment at Maddilapalem Nr CMR Central, Visakhapatnam. Ph : 93467 74849. [V- 617871]

పండ్లతోట అమ్మకం

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒ జిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

Services

BUSINESS OFFER

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

GOLD FINANCE



■ **Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

AYURVEDA

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

TOURS & TRAVELS



■ 27/1 గంగాసాగర్ + కామఖ్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V- 599930]

■ **S.S. ట్రావెల్స్** online APSRTC - VOLVO Buses-Kesari & Southern Packages, TTD రూమ్స్ / ట్రైన్ /ఫ్లైయిట్ టికెట్స్ & western union money transfer Opp: శ్రీ సీతారామ మెడికల్స్, 7 రోడ్ జం॥, శ్రీకాకుళం. సెల్: 9848537356 [S-6149558]

VAASTHU

■ వాస్తు, వాస్తు : మీ ఇల్లు, స్థలాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలకు మార్పులు, చేర్పులు, ఇతర వాస్తు సమస్యలకు సంప్ర : వాస్తు శాస్త్రాలయమ్, అక్కయ్యపాలెం, విశాఖ. ఫోన్ : 82474 45144. [V- 3381]

Wanted

■ ప్రముఖ **M.N.C లో అవకాశం** కలదు. P/TIME & F/TIME. Any Qualification. Age 18+, No Marketing & No Sales. Contact: 9502727343 (Srinivas) [S- 2985]

■ ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు తెలుగు పండిట్ B.Ed చేసిన Teacher అర్జెంటుగా కావలెను. జీతం: రూ॥10,000/- ఇవ్వబడును. Cell: 9390008788 [S-933562]

■ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పు కావలెను. జీతం:10,000/-పార్ట్‌టైమ్.LIC,అగ్రిగోల్డ్ పెరల్స్‌వారికి& టీము కలవారికి ప్రాధాన్యత VZM. 8179045512 [S - 608734]

■ **Excelent Independent Opportunity :-** పార్ట్ & ఫుల్‌టైమ్‌గా నిరుద్యోగులు, ప్రైవేట్ టీచర్స్, ఎంప్లాయిస్, గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. ✆ 83746 28425 / 73829 31665. [V- 595]

■ ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 97057 11788 [R-857699]

■ **Waiters Male/Female Delivery Boys** to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. Contact : 93461 22991. [V- 122]

■ రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 95051 24000, 95051 25000 [B-0886511]

■ గాయత్రి హోం హెల్త్ కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 9542851122, 9542861122. [B-0886512]

■ గాయత్రి ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 97051 51122, 9553171122, 97051 31122, 95429 61122. [B-0886508]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322. [B-0886507]

■ కొబ్బరి నూనె మిల్లులో వర్కర్‌గా పనిచేయుటకు మగ/ఆడ మనుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. వసతి కల్పించబడును. సెల్: 94401 84658. [R-857811]

■ **AP Govt(R)** నూతనంగా ప్రారంభిస్తున్న సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ P/F చదివిన యువకులు కావలెను. Age : 17 to 24 లోపు. నోఫీజు రూంఫ్రీ. 95535 27209 [R-980639]

■ ఉద్యోగమేళా! SHARA గ్రూప్ ఆఫ్ కంపెనీ VZM, SKLM లో ఉద్యోగాలు అ: 10-డిగ్రీ, డిప్లమా జీ: 5000 శిక్షణ తర్వాత 10 వేలు ఆపైన నోఫీ, ఫ్రీ వసతి. 9010420209 [T-0890799]

■ మా సంస్థ 22 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా ప్రారంభించే మా బ్రాంచ్ ఆఫీస్‌లలో పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు 30 సం॥లోపు యువకులు కావలెను. అర్హత : 10th to డిగ్రీ(పాస్/ఫె). సాలరీ+బస్‌పాస్+ఫ్రీరూం. 70935 59029. [V- 6163]

■ **Wanted Sales Representatives** for Reputed Surgical Organization in AP (Attractive Package) Mail your to skms.ag@gmail.com [L-604000]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ ఇంటి వద్దనే ఉంటూ మా ప్రముఖ సంస్థలో తెలుగు మాట్లాడే టెలీకాలర్స్ (M/F) & ఏజెం ట్స్ (P/F) కా॥ జీ: 16,000+ ఇన్సెంటివ్స్, నో రిజిస్ట్రేషన్ ఫీజ్ డై॥ కం॥ రిక్రూ. 9701508890 [HA-51493]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లోఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోంనందు నర్సులు, ఆయాలు , అటెండర్లు కావలెను. వయస్సు : 20-40 సం॥. వసతి +భోజనం, నెలకు 9 వేల పైన. Ph: 7658930880, 7730006721. [H-695270]

■ స్పాట్‌జాయినింగ్‌మీజిల్లాలోగల ప్రముఖ ప్రవేట్ Ltdకంపెనీలలోపనిచేయుటకుసూ॥వైజర్స్, అకౌంటెంట్స్, టీంలీడర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. రూం + భోజనంఫ్రీ.Q:5th-డిగ్రీ.9640053166,9640211329 [G-646]

■ భూమాత గ్రూప్స్ అమరావతి గ్రీన్ సిటీ అభివృద్ధి చెందిన ప్లాట్లను మార్కెటింగ్ చేయుటకు T.S.M', A.G.M's, D.G.M's P/Fగా చేయుటకు Rtd. స్త్రీ/పు కావలెను. ఫోన్ : 84659 98378. [V- 5454]

■ **Wanted Telecallers & Executives &** Team Leaders. Qualification : Inter Pass & Graduate. RU Loans Distribution Services Pvt Ltd., Nr. Bhaskarama Theatre, Kasibugga. Ph : 83741 66683 [V- 650]





గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పిల్లలందరికీ వ్యాక్సిన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఈ ఏడాదిలో నిర్వహించే ప్రత్యేక ఎనలైజల్ ఇమ్యూనైజేషన్ డ్రైవ్‌లో పిల్లలందరికీ వ్యాక్సిన్ అందాలని, అందకు వైద్య సిబ్బంది, ప్రజలు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.తిరుపతిరావు అన్నారు. స్థానిక డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో సంబంధిత అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాదిలో వరుసగా మూడు(జనవరి, ఫిబ్రవరి, మార్చి) నెలల్లో, నెలకు మూడు రోజుల వంతున ఇమ్యూనైజేషన్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆయా రోజుల్లో ఇప్పటివరకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల్లో తప్పిపోయిన పిల్లల(డ్రాపౌట్, లెఫ్ట్ అవుట్)కు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. జనవరిలో 8, 11, 12 తేదీల్లో, ఫిబ్రవరిలో 15, 16, 19 తేదీల్లో, మార్చిలో 26, 27, 29 తేదీల్లో ఈ ప్రత్యే డ్రైవ్ ఉంటుందని అన్నారు. సమావేశంలో డాక్టర్ బగాది జగన్నాథరావు, డాక్టర్ మెండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

● ఏప్రిల్ 8న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

శ్రీకాకుళం: జిల్లాలోని మోడల్ స్కూల్స్(ఆదర్శ పాఠశాలల్లో)లో 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఏప్రిల్ 8వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదర్శ పాఠశాలలో ఆ రోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లిషు మీడియంలో ఉంటుందని తెలిపారు. ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు నెట్ బ్యాంకింగ్/క్రెడిట్/డెబిట్ కార్డులను ఉపయోగించి గేట్వే ద్వారా పరీక్ష రుసుం చెల్లించిన తర్వాత వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించబడుతుందన్నారు. ఆ జనరల్ నెంబర్ ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ కులాలకు రూ. 100, ఎస్సీ, ఎస్టీ కులాలకు రూ. 50 ఫీజు ఉంటుందన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశపరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులు 50 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం 35 మార్కులు పొంది ఉండాలని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి రూ. 301 కోట్లతో ప్రతిపాదనలు



మాట్లాడుతున్న ఈఈ చంద్రశేఖరరావు

నరసన్నపేట: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.301 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఈఈ(విశాఖ) చంద్రశేఖరరావు అన్నారు. ప్యాకేజీ వన్ కింద విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉండగా, వీటిల్లో పాఠశాలల అభివృద్ధికి రూ. 850 కోట్లుతో ప్రతిపాదనలు చేశామన్నారు. నరసన్నపేట శనివారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎంఈఓల నుంచి సేకరించిన సమాచారం మేరకు ఆయా పాఠశాలల్లో వసతుల కల్పనకు వీలుగా పనులు చేయనున్నామన్నారు.

నేటి నుంచి కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బందికి సోమవారం నుంచి ఐదు రోజుల పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన కల్పించనున్నట్టు వీసీ కూన రామ్‌జీ తెలిపారు. వర్సిటీలో 200 మంది బోధనేతర సిబ్బంది ఉండగా, 10వ తరగతిపై అర్హత ఉన్నవారు 120 మంది ఉన్నారని, వీరందరికీ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహుళ ఔషధ చికిత్సతో కుష్టు నివారణ



రికార్డులు పరిశీలిస్తున్న కామేశ్వరప్రసాద్

రాజాం రూరల్: బహుళ ఔషధ చికిత్స ద్వారా కుష్టువ్యాధి నివారించవచ్చునని జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి వై.కామేశ్వరప్రసాద్ అన్నారు. పొగిరి లెప్రసీ కేంద్రంతో పాటు పీహెచ్‌సీని శనివారం ఆయన సందర్శించారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పీహెచ్‌సీలో కుష్టురోగులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఎల్‌సీడీసీ సర్వే ద్వారా 205 కొత్త కేసులను గుర్తించామని వెల్లడించారు. వీరికి అవసరమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. అనంతరం లెప్రసీ కేంద్రంలోని రోగులను తనిఖీ చేశారు. ఆయనతో పాటు వైద్యాధికారి పీవీ లింగరాజు, డీపీఎంఓ పాలవలస శ్యామసుందరరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

- జి.సిగడాం కేజీబీవీలో అమలుకాని మెనూ
- భోజనంలో నాణ్యత లేకే అనారోగ్యం పాలైన విద్యార్థినులు
- ఇప్పటికీ తగ్గుముఖం పట్టని వాంతులు, విరేచనాలు
- రాజాం సీహెచ్‌సీలో బాధిత విద్యార్థినులు
- కేజీబీవీ మొత్తం ఖాళీ

రాజాం సీహెచ్‌సీలో ఒకేబెడ్‌పై ఇద్దరేసి విద్యార్థినులకు వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం



డ్రాపొట్లతో పాటు పిల్లలను చదివించే స్థోమత లేక, పౌష్టికాహారం అందించే పరిస్థితి లేక చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను కస్తూరిబా విద్యాలయాల్లో చేర్పిస్తున్నారు. అక్కడ కూడా అవినీతి రాజ్యమేలుతుండటంతో పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదు. జి.సిగడాం కేజీబీవీలో శుక్రవారం ఫుడ్ పాయిజన్ కారణంగా 47 మంది విద్యార్థినులు ఆస్పత్రి పాలైన నేపథ్యంలో ఇప్పుడిప్పుడే అక్కడి లోటుపాట్లు వెలుగుచూస్తున్నాయి.

పేరుకే మెనూ..

పెట్టిందే తిను..!

రాజాం సిటీ/జి.సిగడాం:

ఒకేసారి 47 మంది కేజీబీవీ విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం, నాసిరకం భోజనం అందిస్తుండటమే ఈ ఘటనకు కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. జి.సిగడాం కేజీబీవీ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 202 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఈ నెల 5న వీరి హాజరుశాతం 196గా నమోదైంది. మెనూ ప్రకారం ఆ రోజు ఉదయం ఇడ్లీ, చెట్నీ అందించాలి. కానీ ఈ పాఠశాలలో ఇడ్లీ కొంత మందికి, మరికొంతమందికి పులిహోరా అందించినట్లు పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. కొంతమందికి చెట్నీ కూడా అందించకపోవడంతో బయట నుంచి పచ్చడి ప్యాకెట్లను తీసుకొచ్చి అల్పాహారం తీసుకున్నారు. ఇక్కడ విద్యార్థినులకు కాచి చల్లార్చిన నీటిని అందించాల్సి ఉండగా అటువంటి ఏర్పాట్లు చేయలేదు. ఫలితంగా కలుషిత నీటిని విద్యార్థులు తాగుతున్నారు. వీటితోపాటు శుక్రవారం అందించిన గుడ్లలో నాణ్యత లోపించడం, అన్నంలో తేడా రావడం వంటి కారణాలతో 47 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం నుంచే విరేచనాలు, వాంతులు అధికమౌతుండగా కేజీబీవీ అధికారిణులు బయటకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచారు. కనీసం తల్లిదండ్రులకు, వైద్యాధికారులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తీవ్రత అధికమై సాయంత్రం పలువురు విద్యార్థులు పూర్తిగా నీరసపడ్డారు. పరిస్థితి విషమించడంతో కొంతమంది విద్యార్థినిల తల్లిదండ్రులకు మాత్రమే కేజీబీవీ అధికారిణిలు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న మీడియాకు కూడా కేవలం 11 మంది విద్యార్థినులు మాత్రమే అస్వస్థతకు గురైనట్లు తెలిపి దాటవేశారు.

రాజాం సీహెచ్‌సీలో బాధిత విద్యార్థినులు.....

జిల్లా వైద్యాధికారి ఎస్.తిరుపతిరావుతోపాటు సిబ్బంది శుక్రవారం రాత్రి కేజీబీవీకి చేరుకోగా విద్యార్థినిల పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో రాజాం సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికప్పుడు 108 ద్వారా 36 మంది విద్యార్థినులను రాజాం సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. శనివారం కూడా ఈ వైద్యసేవలు కొనసాగుతూనే ఉన్నాయి. మరో 11 మంది విద్యార్థినులు కూడా అస్వస్థతతో శనివారం సీహెచ్‌సీకి చేరుకున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు జి.సిగడాంలోని కేజీబీవీకి చేరుకొని తమ పిల్లలను ఇళ్లకు తీసుకోయారు. దీంతో కేజీబీవీ మొత్తం ఖాళీ అయింది.

తల్లిదండ్రుల్లో ఆందోళన..

తమ పిల్లలకు ఇంత దుస్థితి వస్తుందనుకుంటే పస్తులైనా ఉంచి ఇంటి వద్దే చదివించుకునేవాళ్లంగాని ఇలా కేజీబీవీలో చేర్పించేవాళ్లం కాదని పలువురు తల్లిదండ్రులు వాపోయారు. ఇంత తంతు జరుగుతున్నా ఉన్నతాధికారులు, పాలకులు పట్టనట్లు వ్యవహరించడంపై మీడియా ముందు మండిపడ్డారు. పాఠశాల వద్ద పరిశుభ్రతలేదని, మెనూ సక్రమంగా ఉండడంలేదని, సరైన భోజనం పెట్టడం లేదని విద్యార్థినులు వాపోయారు. వీటి గురించి బయటకు చెబితే పాఠశాలలో ఇబ్బందులు వస్తాయని ఇంతవరకు చెప్పలేదని పలువురు కంట తడిపెట్టారు.

ఒకే బెడ్‌పై ఇద్దరికి వైద్యం....

రాజాం సీహెచ్‌సీ ఒక్కోబెడ్‌ను ఇద్దరేసి విద్యార్థినిలకు కేటాయించి చికిత్స అందిస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నప్పటికీ విద్యార్థినులను అలాగే ఉంచేశారు.

స్పందించిన కలెక్టర్.....

ఈ ఘటనపై కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి స్పందించి సంఘటనా స్థలం వద్దకు వచ్చిన వైద్యాధికారులతోపాటు రాజీవ్ విద్యామిషన్ ప్రత్యేకాధికారుల నుంచి వివరాలు సేకరించారు. పాఠశాలకు మూడు రోజులు సెలవు ప్రకటించారని తహసీల్దార్ టి.నర్సయ్య తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, రాష్ట్రబాలికల సంక్షేమాధికారి గీతలు రాజాం సీహెచ్‌సీకి చేరుకుని విద్యార్థినులను పరామర్శించారు.



నాణ్యతలేని సరుకులు పరిశీలిస్తున్న అధికారులు



వివరాలు సేకరిస్తున్న మహిళా కమిషన్ సభ్యులు

కనిష్ట స్థాయికి చేరిన వంశధార ప్రవాహం

జలుమూరు: జిల్లాకు జీవనదిగా పేరొందిన వంశధార నది ప్రవాహం కనిష్ట స్థాయి 120 క్యూసెక్కులకు పడిపోయింది. బ్యారేజి గేట్లు కూడా రెండు రోజులుగా మూతపడటంతో దిగువ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. గొట్టబ్యారేజి మొదలు నదికి కుడివైపు ఉన్న మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు ఎండిపోతున్నాయి. పెసర, మినప, మొక్కజొన్న, కంది, నువ్వు, సారికంద, రాగులు తదితర పంటలు నీరు లేక ఎండిపోతున్నాయి. ఈ విషయమై హిరమండలం డివిజన్ డీఈఈ ఎం.ప్రభాకరరావు మాట్లాడుతూ ఎగువ ప్రాంతం నుంచి 120 క్యూసెక్కులు నీరు వస్తోందన్నారు. రిజర్వాయర్‌లో కొంత నీరు నిల్వ ఉంచాలన్న నిబంధన మేరకు గే ట్లు మూశామన్నారు. రైతులు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కిందకు 100 క్యూసెక్కులు వరకూ నీరు విడిచిపెడతామని చెప్పారు.



నదిలో తగ్గిన నీటి ప్రవాహం

పేదలకు ఉచితంగా న్యాయ సహాయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి నిర్మలాగీతాంబ

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందేలా చేయడమే న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని, ఆ దిశగా అందరూ కృషిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు వి.బి.నిర్మలాగీతాంబ అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానంలో జరిగిన ప్యానల్ న్యాయవాదుల శిక్షణలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత న్యాయసేవలపై అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ పొందిన న్యాయవాదులు వారి ప్రాంతాల్లో పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలని సూచించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, మాస్టర్ ట్రైనీలు ఆర్.శ్రీనివాసరావు, టి.సుబ్బారావు, ఫస్ట్ అడిసినల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.గౌతంప్రసాద్, ఫ్యామిలీ కోర్టు కమ్ థర్డ్ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి కె.సుధామణి, స్పెషల్ జడ్జి ఫర్ ఎస్సీ, ఎస్టీ కమ్ ఫోర్తు అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి వి.గోపాలకృష్ణారావు, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ సి.బి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.వి.ప్రసాదరావు, అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.శాంతిశ్రీ, ఫస్ట్ అడిషినల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాస్ జడ్జి ఎల్ దేవీ రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

కొత్తూరు: పునరావాస కాలనీలో తాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ మహసింగిగూడ వద్ద ఉంటున్న పాడలి నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం కాలనీకి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ చక్రధరబాబును కలిసి సమస్యలు విన్నవించారు. నిర్వాసితులందరికీ అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని పలువురు కోరారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వితరణ చేసిన బియ్యాన్ని నిర్వాసిత కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ వంశధార పునరావాస కాలనీల్లో టీటీడీ సమకూర్చిన రూ. 8 లక్షలతో భజన మండళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పునరావాస కాలనీల్లో 155 పనులకు గాను రూ.7 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఆయనతో పాటు డీఎస్ఓ మోహన్‌కుబాబు, సివిల్ సప్లయ్ డీఎం ఆర్.వెంకటేశ్వర్లు , ఆర్డీఓ దయానిధి, తహసీల్దార్లు సావిత్రి, జల్లేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ సమకూర్చిన బియ్యాన్ని నిర్వాసితులకు అందజేస్తున్న జేసీ చక్రధరబాబు

జ్ఞాపకాల ఒడిలో..

- 30 ఏళ్ల తర్వాత కలిసిన పదో తరగతి పూర్వ విద్యార్థులు



ఆనాటి గురువులతో 1985-86 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

రాజాం రూరల్: వారంతా కలసి చదుకున్నారు..కలసి ఆడుకున్నారు.. ఉన్నత చదువులు, ఉద్యోగ రీత్యా, కుటుంబ నేపథ్యం కారణంగా ఒకరికి ఒకరు దూరమయ్యారు. 30 ఏళ్ల అనంతరం వారిలో అందుబాటులో ఉన్నవారంతా ఒకచోటికి చేరారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. 1985–86 విద్యాసంవత్సరంలో రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం కంచరాం వద్ద తృప్తి రిసార్ట్‌లో కలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకోవడంతో పాటు అభివృద్ధి చెందిన వారంతా, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తోటి స్నేహితులను ఆదుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారు. తమ స్నేహితుల్లో మరణించినవారికి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు ఆకిరి రామారావు, కె.పెంటయ్య, జి.మోహనరావు, జి.రామచంద్రినాయుడు, ఓజేఎస్ రత్నం, బి.విశ్వనాథం మాస్టార్లను ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేయాలని, ప్రతి ఏడాది ఇలా ఒకచోట కలవాలని తీర్మానం చేసుకున్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

Praja Sankalpa Yaatra



• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన



సంకల్పానికి సలాం

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..





కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

• మళ్లీ రా అన్నా..



..u చూస్తూ..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.



• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

శ్రీకాకుళం | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

నేడు 40 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్

- అంబేడ్కర్ వర్సిటీ వీసీ రామ్‌జీ



వివరాలు వెల్లడిస్తున్న అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ కూన రామ్‌జీ

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ బోధనా సిబ్బంది నియామకంలో భాగంగా 40 పోస్టుల భర్తీకి ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కూన రామ్‌జీ తెలిపారు. ఎచ్చెర్లలోని వర్సిటీ పరిపాలన కార్యాలయంలో శనివారంలో రిక్రూట్‌మెంట్ వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం వర్సిటీలో గత వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు హయాంలో ఐదు ప్రొఫెసర్, రెండు బ్యాక్ లాగ్ అసోసియేట్ ప్రొఫెసర్, ఒక బ్యాక్ లాగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి దరఖాస్తులు ఆహ్వానించారని, గవర్నర్ నామినీ అనుమతులు వచ్చిన వెంటనే నియామక బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలకు అనుగుణంగా ఆదివారం 40 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించి కామర్స్‌లో నాలుగు, ఎకనామిక్స్‌లో రెండు, ఇంగ్లీషులో మూడు, న్యాయవిద్యలో నాలుగు, లైబ్రరీ ఇన్‌ఫర్మేషన్‌లో రెండు, రూరల్ డెవలప్‌మెంట్‌లో రెండు, సోషల్ వర్కులో ఒకటి, కంప్యూటర్ సైన్స్‌లో మూడు, గణితంలో మూడు, ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఐదు పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ విభాగంలో కామర్స్‌లో ఒకటి, ఎకనామిక్స్‌లో 1, న్యాయవిద్యలో 2, సోషల్ వర్కులో 1, గణితంలో 2, ఆఅర్గానిక్ కెమిస్ట్రీలో ఒక పోస్టుకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్ష, నియామక ప్రక్రియ వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, పాలక మండలి సభ్యులు ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు, ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్యలతో రిక్రూట్‌మెంట్‌పై చర్చించారు.

జెడ్పీ సమావేశాలకు...

జన్మభూమి సెగ!



హాజరైన ఇద్దరు సభ్యులతో సమావేశ మందిరం. చిత్రంలో జెడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ

- మొత్తం 7 స్థాయీ సంఘ సమావేశాలు వాయిదా పడిన వైనం
- చైర్‌పర్సన్ సహా అందరూ డుమ్మా..!
- బోసిపోయిన సమావేశ మందిరం

అరసవల్లి: జన్మభూమి..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమం. అయితే ఈ గ్రామసభల పుణ్యమా అని జిల్లాలో కీలకమైన జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు పూర్తిగా వాయిదా పడ్డాయి. సభాధ్యక్షురాలు జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి సహా అధికార పార్టీకి చెందిన నేతలెవ్వరూ హాజరుకాకపోవడంతో శనివారం సభకు 'కోరం' లేక వాయిదాకు దారితీశాయి. దీంతో జెడ్పీ సమావేశ మందిరం ఖాళీ కుర్చీలతో బోసిపోయింది. 'కోరం' లేనందునే వాయిదా వేశామంటూ జెడ్పీ సీఈఓ బి.నగేష్ అధికారిక ప్రకటన చేసినప్పటికీ, సభను నడిపించే నాయకురాలే గైర్హాజరు కావడం తీవ్ర చర్చలకు దారితీస్తోంది. అందునా జెడ్పీ స్థాయి సమావేశాల స్థాయిని మరింత దిగజార్చినట్లు స్పష్టమవుతోంది. అయితే మొత్తం సమావేశాలకు ఇద్దరు సభ్యులే హాజరు కావడం విశేషం. జెడ్పీలో పరిస్థితులను ఆరా తీసిన కొందరు జిల్లా స్థాయి అధికారులు 'మనం.. మరెందుకు..' అన్నట్లుగా డుమ్మా కొట్టగా, మరికొందరు తమ కింద స్థాయి సిబ్బందిని నామమాత్రంగా సమావేశాలకు పంపించారు.

ఇద్దరే.. ఇద్దరు

శనివారం ఉదయం నిర్వహించిన సమావేశానికి గ్రామీణాభివృద్ధి కమిటీ (2వస్థాయి) సభ్యుల్లో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు గొండు రామన్న, కో ఆప్షన్ సభ్యుడు సదానంద రౌళో మాత్రమే హాజరయ్యారు. అయితే సభాధ్యక్షత వహించాల్సిన జెడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి హాజరయ్యుంటే ఈ సమావేశానికి కోరం ఉండేది. సమావేశంలో గ్రామీణాభివృద్ధికి చెందిన పలు అంశాలు చర్చలోకి వచ్చేవి. ఇక మిగిలిన విద్య వైద్య ఆరోగ్య కమిటీ(4వస్థాయి), ఆర్థిక ప్రణాళిక కమిటీ (1వస్థాయి), పనుల కమిటీ (7వస్థాయి), వ్యవసాయ కమిటీ (3వస్థాయి), స్త్రీ శిశు సంక్షేమ భద్రత కమిటి (5వస్థాయి), సాంఘిక సంక్షేమ సంఘ కమిటి (6వస్థాయి) సభ్యులు ఎవరూ హాజరుకాలేదు. దీంతో మొత్తం స్థాయి సంఘ సమావేశాలు వాయిదా పడ్డాయి. 60 రోజుల కొకసారి కచ్చితంగా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్వహించాల్సి ఉండడంతో శనివారం ఈ మేరకు అధికారులు ఈ సమావేశాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 22న నిర్వహించనున్న జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈమేరకు స్థాయి సంఘ సమావేశాల్లో వచ్చిన ప్రతిపాదనలపై చర్చ జరగాల్సి వుంది. అయితే స్థాయి సమావేశాలు జరగకపోవడంతో జనరల్ బాడీ మీటింగ్‌లో ఏం చర్చిస్తారో.. ఏం తీర్మానాలు ప్రభుత్వానికి నివేదిస్తారో...అధికార పార్టీ నేతలకే తెలియాల్సి ఉంది..! ఇదిలావుంటే స్థాయి సంఘ సమావేశాలకు తాము రాకపోతే..రంకెలేసిన అధికార పార్టీ అగ్ర నేతలు.. ఇప్పుడు ఎలా స్పందిస్తారో..అంటూ సమావేశాలకు వచ్చి వెళ్తున్న అధికారులు గుసగుసలాడుకోవడం కన్పించింది.

అక్కడ చీవాట్లు, తిరస్కారాలే.. అయినా!

జన్మభూమి పేరుతో అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీ సభ్యులెవ్వరూ స్థాయి సంఘ సమావేశాలకు హాజరుకాలేదు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న జన్మభూమి సమావేశాల్లో వారికి, వారి అగ్రనేతలకు జనం తమ నిరసనలతో చీవాట్లు పెడుతున్నారు. కొన్ని చోట్ల పూర్తి స్థాయి అసంతృప్తితో తిరస్కారాలను చూపెడుతూ సమావేశాలకు బహిష్కరిస్తున్నారు. మరికొన్ని చోట్ల సమావేశాలు జరపకూడదంటూ అడ్డుకుంటున్నారు. పాలకొండ నియోజకవర్గం సీతంపేటలో శనివారం ఓ గ్రామంలో జన్మభూమి సమావేశానికి సాక్షాత్తు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మిని సభలకు రావొద్దంటూ అక్కడి గిరిజనులు అడ్డుకున్నారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కన్పిస్తోంది. అయినా అధికార పార్టీ నేతలు మాత్రం జనంలోకి వెళ్తున్నామంటూ..ప్రభుత్వ కార్యక్రమమంటూ జిల్లాలో చట్టసభల్లాంటి జెడ్పీ సమావేశాలకు డుమ్మా కొట్టారు. దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వేలాది రూపాయలు ప్రజాధనం వృథా అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



వెలవెలబోతున్న సభాధ్యక్ష స్థానాలు

పాఠ్యాంశంగా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర

- యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు విజయగౌరి



సభలో మాట్లాడుతున్న విజయగౌరి

రణస్థలం: విద్యారంగంలో సావిత్రిబాయి పూలే సరికొత్త ఒరవడి సృష్టించారని, ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి కోరారు. శనివారం రణస్థలం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విజయగౌరి మాట్లాడుతూ పూలే జయంతి రోజైన జనవరి 3న జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే అప్పట్లోనే హంటర్ విద్యా కమిషన్‌ను వేయించి పాఠశాలల ఏర్పాటు, ఉపకార వేతనాలు, బాలికా విద్య వంటి అంశాలను ప్రతిపాదించి విద్యారంగంలో నూతన పోకడలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. బాలికా విద్యకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, కార్యవర్గ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, ఎంఈఓ ఎ.త్రినాథరావు, యూటీఎఫ్ నాయకులు కె.ప్రసూన, జె.వెంకటేశ్వరి, ఐ.వేణుమాధవి, సీహెచ్ అనూరాధ జ్యోతి, ఎ.సునీత, ఎస్.తులసీదాస్, డి.కోటేశ్వరరావు, నారాయణరావు, రాజారావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'మార్పు' మార్గమే శరణ్యం



బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

శ్రీకాకుళం:

విద్యారంగ, ఉపాధ్యాయ, సామాజిక సమస్యల పరిష్కారం కోసం మార్పు బాలకృష్ణమ్మ చూపిన పోరాట మార్గమే శరణ్యమని ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. పోరాట యోధుడైన మార్పు ఐదో వర్ధంతి సందర్భంగా శనివారం ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయ ఆవరణలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పోరాటాల ప్రతిరూపమే బాలకృష్ణమ్మ అన్నారు. ధర్నా వంటి పోరాట రూపానికి ఆచరణలో గొప్పదనాన్ని తీసుకువచ్చిన గొప్ప పోరాట ధీరుడని కొనియాడారు. సీపీఎస్ వంటి దుర్మార్గమైన పథకాన్ని తొలి రోజుల్లోనే వ్యతిరేకించి పోరాడాలని బాలకృష్ణమ్మ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టెంక చలపతిరావు, నాయకులు గురుగుబెల్లి బాలాజీరావు, వానా కామేశ్వరరావు, పి.ఆనందరావు, మెండ రామినాయుడు, బల్లెడ రవి, వై.వి.రమణ, ఎం.కిరణ్, ఎం.వెంకటరమణ, జనార్దనరావు, బి.నవీన్, సుమలత, అప్పారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.2 లక్షల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న మల్లికార్జునరావు, రామ్మోహన్ కుటుంబసభ్యులు

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన సకలాభక్తుల మల్లికార్జునరావు, శైలజ.. రామ్మోహన్, సుజాత దంపతులు రూ.2 లక్షలను విరాళంగా అందజేశారు. శనివారం సాయంత్రం ఆదిత్యున్ని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈఓ వి.శ్యామలాదేవిని కలిసి విరాళాన్ని డీడీ రూపంలో అందించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ, వైశ్య సంఘ ప్రముఖులు పి.వి.రమణ, కోరాడ రమేష్, వైశ్యరాజు శ్రీనివాసరాజు, బరాటం బాబ్జీ (నవత) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేత రమణ మాట్లాడుతూ ఆలయానికి దాతలు ఎంతో సహకారం అందిస్తూ ఆదిత్యుని ఆస్తులను పెంచుతున్నారని, అయితే కొందరు చీడ పురుగులు ఆస్తులను కరిగించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని రక్షించే ప్రయత్నం చేయాలని ఈఓను కోరారు.

ఆదిత్యున్ని దర్శించిన ఫారెస్ట్ అధికారి..

అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామిని శనివారం ఉదయం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మల్లికార్జునరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించి స్వామి వారి ప్రసాదాలను అందజేసారు. ఈయన వెంట డీఎఫ్‌వోలు శాంతిస్వరూప్, బి.ధనుంజయరావు తదితరులున్నారు. హెచ్‌పీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శర్మ కూడా ఆదిత్యున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. పూజా కార్యక్రమంలో పాలకొండ ఈఓ కె.వి.రమణమూర్తి, ఆలయ సహాయ ఇంజినీర్ విస్సు తదితరులు పాల్గొన్నారు.

మూడు గంటలు నిలబడిన ఎంపీడీఓ



టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష మాట్లాడుతుండగా నిలబడి చూస్తున్న ఎంపీడిఓ (చేతులు కట్టుకున్న వ్యక్తి)

కాశీబుగ్గ : సభావేదికలో మంత్రి పక్కనే కూర్చోవాల్సిన ఎంపీడీఓ మూడుగంటల వరకు చేతులు కట్టుకుని నిలబడడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పలాస మండలం రంగోయి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి అచ్చెనాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, గౌతు శిరీష పాల్గొన్న కార్యక్రమంలో పలాస ఎంపీడీఓ పి.సూర్యనారాయణ జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేంత వరకు నిలబడే ఉన్నారు. ఆఖరుకు జన్మభూమి కమిటీ సభ్యులు కూడా కుర్చీలు వేసుకుని కూర్చోగా అధికారి మాత్రం నిలబడే ఉండిపోయారు. ఎంపీడీఓతో పాటు మండల ప్రత్యేకాధికారి ఎస్.సుబ్రహ్మణ్యంకు కూడా కుర్చీ దొరకలేదు. ప్రజలకూ ఇదే పరిస్థితి ఉండడంతో పింఛన్ కోసం వచ్చిన నిలబడలేక గేదెల పారమ్మ మూర్ఛపోయింది.

టీడీపీ నేతలకు షాక్



టీడీపీ నేతలను అడ్డుకుంటున్న గిరిజనులు

సీతంపేట: సీతంపేట ఏజెన్సీలో సోమగండి పంచాయతీలో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి వచ్చిన టీడీపీ నేతలు, అధికారులను గిరిజనులు అడ్డుకున్నారు. సమస్యలు పరిష్కరించని జన్మభూమి ఎందుకని గిరిజనులు నిలదీశారు. శనివారం సోమగండిలో జన్మభూమి గ్రామసభ నిర్వహించడానికి జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు పాలక రాజబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తోట ముఖలింగం, ఎంపీటీసీ దమయంతి తదితరులు వచ్చారు. అలాగే తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు సీడీపీవో నాగరాణి తదితర అధికారులు వచ్చారు. వీరందరూ గ్రామంలోకి అడుగు పెట్టిన వెంటనే ఒక్కసారిగా గుమిగూడిన జనం ఇక్కడ గ్రామసభ నిర్వహించవద్దని పట్టుబట్టారు. ఎంపీపీ ఎస్.లక్ష్మి, సోమగండి సర్పంచ్ ఎస్.గోపాలు, చంద్రశేఖర్, తోటయ్య తదితరులు గ్రామ సభ నిర్వహించడానికి వీల్లేదన్నారు. గత సమస్యలే పరిష్కరించకుండా ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. దీంతో చేసేది లేక వారు వెనుదిరిగారు.

అలాగే బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినందుకు నిరసనగా కడగండి, శంబాం గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలను గిరిజనులు అడ్డుకున్నారు. ప్రత్యేకాధికారి భవాని శంకర్, ఎంపీడీఓ రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించడానికి తొలుత కడగండి వెళ్లగా సర్పంచ్ ఎస్.రాము, ఎంపీటీసీ పుష్ప, పీసాచట్టం ఉపాధ్యక్షుడు నిమ్మక సోమయ్య ఆధ్వర్యంలో గ్రామసభను అడ్డుకున్నారు. అలాగే శంబాంలో కృష్ణ, గణేష్ తదితరుల ఆధ్వర్యంలో జన్మభూమిని బహిష్కరించారు.

ప్రశ్నిస్తే అడ్డుకుంటాం!



ఎంపీటీసీ, టీడీపీ కార్యకర్త మధ్య ఘర్షణ

ఆమదాలవలస రూరల్: మండలంలో అక్కులపేట పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి–మాఊరు కార్యక్రమం శనివారం ఘర్షణ వాతావరణానికి దారి తీసింది. అక్కులపేట గ్రామంలో సర్పంచ్ తమ్మినేని చంద్రరావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించి శాఖల వారీగా అంశాలు చదువుతుండగా హౌసింగ్ బిల్లులు మంజూరు కాలేదని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. అప్పులు చేసుకుని ఇళ్లు నిర్మించుకుంటే ప్రభుత్వ విప్ కూన రవికుమార్ సిఫార్సు లేకుంటే అధికారులు బిల్లులు మంజూరు చేయడం లేదని, అందుకే హౌసింగ్ గురించి సభలో మాట్లాడకుండా చేస్తున్నారని వైఎస్సార్ ఎంపీటీసీ సభ్యులు గురుగుబెల్లి ప్రభాకరరావు, సర్పంచ్ చంద్రరావు అభ్యంతరం తెలిపారు. పింఛన్లు, హౌసింగ్ బిల్లులు మంజూరు లేకుంటే గ్రామసభలు ఎందుకు నిర్వహించాలని ప్రశ్నించడంతో అక్కడే ఉన్న టీడీపీ కార్యకర్త గురుగుబెల్లి వెంకటరమణ అడ్డుతలిగారు. దీంతో ఎంపీటీసీ, టీడీపీ కార్యకర్త మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మాటా మాటా పెరగడంతో ఘర్షణకు దిగారు. కుర్చీలు విసురుకునే స్థాయికి రావడంతో పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. టీడీపీ కార్యకర్తలకే పింఛన్లు అందిస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభ తూతూమంత్రంగా ముగించారు.

'అటవీ అగ్ని ప్రమాదాలను నివారించండి'

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో అటవీ అగ్ని ప్రమాదాలను నివారించి అటవీ సంపదను సంరక్షించాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు పి.మల్లికార్జునరావు అటవీశాఖాధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన తొలుత ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అటవీ అగ్నిప్రమాదాల నివారణ– అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అటవీ సంరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ అవసరమని వివరించారు. అగ్నిప్రమాదాల నివారణ ద్వారానే అటవీ సంపద, వన్యప్రాణులను సంరక్షణ సాధ్యపడుతుందన్నారు. సమావేశంలో సీసీఎఫ్ (విశాఖపట్నం) రాహుల్‌పాండే, జిల్లా అటవీశాఖాదికారి సీహెచ్ శాంతిస్వరూప్, అటవీశాఖల అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణ జిల్లా మేనేజర్‌గా మల్లేశ్వరరావు



వావిలపల్లి మల్లేశ్వరరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: విపత్తుల నిర్వహణ విభాగం జిల్లా మేనేజర్‌గా వావిలపల్లి మల్లేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విపత్తుల నిర్వహణ కలెక్టరేట్‌లోని డి సెక్షన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ విభాగం వచ్చి కొన్ని సంవత్సరాలు గడిచినా, ఇప్పటి వరకు జిల్లా మేనేజర్‌ను ప్రభుత్వం నియమించలేదు. తాజాగా గణాంక శాఖలో డీడీగా పనిచేస్తున్న అధికారి వి.మల్లేశ్వరరావుని నియమించింది. ఈయన శ్రీకాకుళం గణాంక కార్యాలయంలోనూ, తర్వాత గత ఏడాది జరిగిన బదిలీల్లో విజయనగరంలోనూ పనిచేశారు. తాజాగా జిల్లా మేనేజర్‌గా విధుల్లోకి చేరారు.

గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి



సంఘీభావం తెలుపుతున్న రెడ్డి శాంతి, ఎమ్మెల్యే కళావతి

సీతంపేట:

గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి స్పష్టం చేశారు. వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినందుకు నిరసనగా మూడు రోజులుగా సీతంపేట ఐటీడీఏ ఎదుట గిరిజనులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతితో పాటు ఆమె సంఘీభావం తెలిపారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని చంద్రబాబు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని చంద్రబాబు చెబుతున్న మాటల్లో వాస్తవాలు లేవన్నారు.

గిరిజనుల హక్కులు కాలరాస్తున్నారు: ఎమ్మెల్యే కళావతి

గిరిజనుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. అగ్రకులాలైన బోయ, వాల్మీకి కులాలను 50 లక్షల జనాభాను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. దీనిపై అందరూ ఉద్యమించాలని కోరారు. మన అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడడం లేదన్నారు. కలిసి కట్టుగా మన హక్కుల గూర్చి పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.లక్ష్మి, బీజేపీ రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షుడు ఎస్పీ పెంటయ్య, ఆదివాసీ చైతన్య సేవాసంఘం కన్వీనర్ ఆరిక సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ కన్వీనర్ జి.సుమిత్రారావు, సర్పంచ్ సాయి కుమార్, గిరిజన ఐక్యవేదిక నాయకులు నిమ్మక కాంతారావు, పత్తిక కుమార్, బిడ్డిక శ్రీను, భానుచందర్, హిమరక మోహన్‌రావు, ప్రసాద్, ఎం.రామారావు,పి.పురుషోత్తం, ఎస్.మహేష్,ఎంపీటీసీ ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు



శాస్త్రీయ నృత్య ప్రదర్శన బృందం దృశ్యం

శ్రీకాకుళం సిటీ: బాపూజీ కళామందిరంలో శనివారం నిర్వహించిన జన్మభూమి సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. ఏపీ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన హిమబిందు బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలను ప్రదర్శించారు. కార్యక్రమ కో–ఆరినేటర్, ప్రముఖ గాయకులు బీఏ నారాయణరావు, డీపీఆర్వో ఎల్ రమేష్, వావిలాల జగన్నాథంనాయుడు, కె.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

8న వేలం

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్‌డివిజన్ కార్యాలయాలు, సాయుధ బలగ ప్రధాన కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్ విడి భాగాలు, ఉడెన్, స్టీలు ఫర్నీచర్ తదితర వస్తువులను ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు శ్రీకాకుళం డీఎస్పీ వి.భీమారావు పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ వేలం పాట కమిటీ సభ్యులైన జిల్లా అడిషనల్ ఎస్పీతో పాటు ఆయా శాఖల అధికారుల సమక్షంలో ఎచ్చెర్ల ఏఆర్ గ్రౌండ్‌లో వేలం వేసేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

ప్యాకేజీ రాని వారికి
రూ.1.50 లక్షల కాలనీ ఇల్లు

- నిర్వాసితులకు జేసీ చక్రధరబాబు హామీ

ఎల్.ఎన్.పేట: వంశధార నిర్వాసితుల్లో అనేక మందికి ఎలాంటి ప్యాకేజీలు రాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నందున అలాంటి వారిని ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షల విలువ చేసే కాలనీ ఇంటిని మంజూరు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు హామీ ఇచ్చారు. మండలంలోని తులగాం, పాడలి పునరావాస కాలనీల్లో శనివారం ఆయన పర్యటించారు. జిల్లా రైస్ మిల్లుల యూనియన్ సభ్యులు ఒక్కొక్క నిర్వాసిత కుటుంబానికి 20కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చిన బియ్యాన్ని జేసీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను జేసీ దృష్టికి తీసుకువచ్చారు. నిర్వాసితుల కోసం జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామని జేసీ అన్నారు. స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని సూచించారు. ఆయనతో పాటు శ్రీకాకుళం ఆర్డీఓ బలివాడ దయానిధి, సివిల్ సప్లయ్ డీఎస్ఓ జి.మోహన్‌బాబు, డీఎం వెంకటేశ్వర్లు, జల్లేపల్లి రామారావు, డీటీ పి.కూర్మారావు, జిల్లా రైస్ మిల్లుల సంఘం ఉపాధ్యక్షుడు లాడి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 72 మంది ఎంపిక



కంపెనీ ప్రతినిధులతో ఎంపికైన విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల సమీపంలోని శ్రీవేంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన థింక్ సింక్ సొల్యూషన్స్ సంస్థ శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇంజినీరింగ్, ఫార్మశీకి చెందిన విద్యార్థులు జిల్లా నుంచి 240 మంది హాజరు కాగా, 72 మంది ఎంపికయ్యారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ ఇంటర్వ్యూలు ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. కంపెనీ ప్రతినిధులు శరవనన్, అర్జున్, రాజా ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోవిందరాజులు, ఇంజినీరింగ్ ఇన్‌చార్జి ఇప్పలి కిశోర్ సహకరించారు.

అలరించిన సినీ సంగీత విభావరి



పేదలకు దుస్తులు వితరణ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య 219వ నెలవారీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి స్థానిక బాపూజీ కళామందిరంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. రాధాకృష్ణ పాణిగ్రహి, గోపిలు పలు సినీగీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. కీబోర్డుపై వెంకట్రావు, రామమూర్తి, తబలాపై అర్జి గణేష్, డోలక్ లక్ష్మణ్, వెంకటలక్ష్మి, రవణమ్మ, సాయిలక్ష్మిలు వీరికి సహకరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రంగస్థల కళాకారుల సమాఖ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీపీఆర్వో ఎల్.రమేష్, జిల్లా పర్యాటకశాఖ అధికారి నారాయణరావు, సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వెంకట్రావు, పన్నాల నరిసింహమూర్తి, ఎల్.రామలింగస్వామి, కళాకారులు పాల్గొన్నారు. ముందుగా 40 మంది పేదకళాకారులకు డా. మందుల మోహనరావు, మెహర్ ప్రైవేట్ ఐటీఐ డైరెక్టర్ (జార్కండ్) పసగాడ హేమసుందర్, సుధారాణి దంపతులు దుస్తులు వితరణ చేయగా, సమాఖ్య పింఛన్లను పంపిణీ చేసింది.

ఉచితంగా పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని నవనంబాడు లోగల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమదాలవలసకు చెందిన హ్యాపీ హోమ్ నీడ్స్ సంస్థ శనివారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా పంపిణీ చేసింది. హ్యాపీ హోమ్ నీడ్స్ సంస్థ ప్రతినిధులు రాజపంతులు రాజబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు చేయూతను ఇచ్చే దిశగా పదో తరగతి పరీక్షల్లో శతశాతం మార్కులు సాధించేందుకు తమ సంస్థ తరపున వీటిని పంపిణీ చేశామని తెలిపారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె.శిమ్మన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజాపంతుల శ్రీనివాసరావు, ప్రదీప్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'వివేకానంద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి'

శ్రీకాకుళం: స్వామి వివేకానంద ప్రబోధాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్–2 పి. రజనీకాంతారావు అన్నారు. స్వామి వివేకానంద 155వ జయంతి నేపథ్యంలో రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ సారథ్యంలో నిర్వహిస్తున్న జాతీయ యువజన వారోత్సవాలను స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వరంగా ఉన్న యువశక్తిని వినియోగించుకోవాలన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న భావ ప్రచార పరిషత్ అధ్యక్షుడు పూడి తిరుపతిరావు మాట్లాడుతూ భారతదేశం విశ్వ గురువు కావాలంటే దేశ పౌరులంతా వివేకానంద ప్రభోదసారాన్ని అవగతం చేసుకొని దేశభక్తితో ముందుకు సాగాలన్నారు. ఇంటాక్ కో–కన్వీనర్ సురంగి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు వివేకానంద ప్రభోదాల నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్, రామకృష్ణా వివేకానంద భావ ప్రచార పరిషత్ కార్యదర్శి బాడాన దేవభూషణరావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు జి. ఇందిరాప్రసాద్ ఉత్సవ కమిటీ సమన్వయకర్త మందపల్లి రామకృష్ణారావు, సభ్యులు గురువు మురళీమోహనరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యువశక్తి–భవ్యదీప్తి స్వామీజీ ప్రబోధాల బులెటిన్‌ను జేసీ–2 ఆవిష్కరించారు. అనంతరం వాటిని కళాశాల విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఎక్కడికక్కడే నిలదీతలు

శ్రీకాకుళం రూరల్: మండలంలో జన్మభూమి కార్యక్రమాలు నిలదీతలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని కిష్టప్పపేట, పాత్రునివలస, అలికాం, సిలగాం సింగువలస గ్రామాంలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొన్నిచోట్ల అక్కడ స్థానిక ప్రజలు కొంత అసహనం వ్యక్తం చేశారు. సమస్యలు చెప్పుకోనీయకుండా పలు చోట్ల పోలీసులు అడ్డుపడ్డారు. పాత్రునివలస గ్రామానికి చెందిన ప్రజలంతా తమకు ఇళ్లు కావాలని దరఖాస్తు చేశారు. సిలగాం సింగువలసలో ఓ మహిళ డ్వాక్రా రుణాలకు సంబంధించి అకౌంట్‌లో రూ.పదివేలు వేస్తామన్నారు కానీ ఇంతవరకూ వేయలేదని అధికారులను నిలదీశారు. దీనిపై స్పందించిన నాయకులు, అధికారులు వచ్చే ఫిబ్రవరి నెల చివరిలో డబ్బులు పడతాయని తెలిపారు.

'ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేస్తాం'

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మరింత చేరువచేస్తామని స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలో గూనపాలెం 33వ డివిజన్‌లో ఇన్‌చార్జి నడగాన విజయ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, పార్టీ నాయకులు కొర్ను ప్రతాప్, బరాటం గుప్తా, కమల, స్థానికులు ఐ.సుజాత, సీడీ లక్ష్మి, గీత, తదితరులు పాల్గొన్నారు.

'పింఛన్లు ఎప్పుడిస్తారు?'

గార: నాలుగేళ్లుగా జన్మభూమి నిర్వహిస్తున్నా అర్హులకు పింఛన్లు అందడం లేదని, వారికి ఎప్పుడు పింఛన్లు ఇస్తారో చెప్పాలని సతివాడ వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ యాళ్ల నారాయణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం సతివాడలో జరుగుతున్న జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ఎంపీటీసీ మాట్లాడుతూ ఏటా జరుగుతున్న ఈ కార్యక్రమం టీడీపీ వాళ్ల గొప్పలు చెప్పేందుకే సరిపోతోందని అన్నారు. పేదలకు మాత్రం లబ్ధి చేకూరడం లేదని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్నేపల్లి సింహాచలం, మార్కెట్ కమిటీ చైర్మన్ పీస రమణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గొంటి పంచాయతీ లంకపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



రూరల్: అకౌంట్‌లో డబ్బులు పడలేదని అధికారులను నిలదీస్తున్న దృశ్యం

'గొండు నర్సింగరావు ఆదర్శప్రాయుడు'



కేక్‌ను గొండు నర్సింగరావుకు తినిపిస్తున్న ధర్మాన

శ్రీకాకుళం అర్బన్: మాజీ ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు ఎందరికో ఆదర్శప్రాయుడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు అన్నారు. గొండు నర్సింగరావు 91వ పుట్టినరోజు సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని పుప్పాలవారివీధిలోని ఆయన స్వగృహంలో శనివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ గొండు నర్సింగరావుకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆయనతో గల అనుభవాలను పంచుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరం మాట్లాడుతూ గొండు కుటుంబానికి, అంధవరపు కుటుంబానికి గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ గొండు సర్పంచ్‌గా, సమితి అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా ఎన్నో పదవులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు గొండు కృష్ణమూర్తి, అంధవరపు సూరిబాబు, కోణార్క్ శ్రీను, చల్లా రవి, గొండు కృష్ణ, ముంజేటి కృష్ణమూర్తి, ఊన్న నాగరాజు, మండవిల్లి రవి, కేఎల్ ప్రసాద్, పడపాన సుగుణారెడ్డి, బెండి గౌరీపతి, అంధవరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారులకు అండగా ఉంటా'

శ్రీకాకుళం పాతబస్టాండ్: మత్స్యకారులకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇప్పటికే తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల తరపున పోరాటాలు చేస్తున్నారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కలెక్టరేట్ వద్ద మత్స్యకార ఐక్యవేదిక, ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 27వ రోజు శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. జగన్ పాదయాత్రలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు సమస్యలు వినిపిస్తామని తెలిపారు. ఓట్లు, రాజకీయాల కోసం అబద్ధాలు చెప్పడం వైఎస్సార్‌సీపీకి తెలీదని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. ఆయనతో పాటుగా కరిమి రాజేశ్వరరావు, చింతు రామారావు, భీమారావు, గుప్పిడిపేట మాజీ సర్పంచ్ పండయర్రన్నలు ఉన్నారు. శనివారం రిలే నిరాహార దీక్షల్లో పోలాకి మండలంలోని పల్లిపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.



మత్స్యకారుల రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

ఎంత బరితెగింపు?



ఫ్లాట్‌ఫారం కింద బిల్డింగ్‌కు మట్టి ఫిల్లింగ్ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం:

స్థానిక దత్త టెంపుల్ సమీపంలో ఇటీవల నూతనంగా వుడాశాఖ కట్టిన ప్లాట్‌ఫారం దిగువ భాగంలో ఓ ప్రైవేట్ వ్యక్తి కట్టే బిల్డింగ్‌కు మట్టిఫిల్లింగ్ చేసేందుకు, మెటీరియల్ వేసేందుకు ఆ ఫ్లాట్‌ఫారంకు సమాంతరంగా ర్యాంప్‌లా ఏర్పాటు చేకున్నారు. దీంతో ఉదయం పూట వాకింగ్‌కు వచ్చిపోయేవారు, రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ బిల్డింగ్‌కు మెటీరియల్ వేసేటపుడు ఆయా వాహనాలు టర్నింగ్ చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎనిమిది మంది పేకాటరాయుళ్లు అరెస్టు

శ్రీకాకుళం సిటీ: నగరంలో బలగ మెట్టు వద్ద శనివారం పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు రెండో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ రవికుమార్, హెచ్‌సీ జగన్మోహనరావు, మరో ఆరుగురు కానిస్టేబుల్స్ ఈ దాడిలో పాల్గొన్నారు. నగరానికి చెందిన పాగోటి రాముతో పాటు పేకాట ఆడుతున్న మరో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 10,800 నగదును స్వాధీనం చేసుకుని, ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

8 నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శ్రీకాకుళం సిటీ: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారంపేట శ్రీగురు రాఘవేంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 8 నుంచి 13 వరకు ధార్మిక, ఆద్యాత్మిక కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బరాటం కామేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమాల్లో భాగంగా 8వ తేదీన సంగీత విభావరి సాయంత్రం 6 గం టలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9తేదీన దైవజ్ఞ తెన్నేటి విక్రమ శర్మ ఉపన్యాసం, భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 10న వక్త ఆర్.రామారావుచే ఉపన్యాస, స్థానిక భజనమండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 11న ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఎం.లలితామణిచే ఉపన్యాస, భజనలు, అలాగే 12న ఉదయం 10 గంటలకి మహాలక్ష్మీ అమ్మవారికి కుంకుమ పూజలు, రాత్రి 7 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే హరికథ కార్యక్రమాలు, 13న ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఎం.లలితామణిచే ఉపన్యాసం, భజనా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is called endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.
ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.



4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:
1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.
2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.


$$Na_2SO_4 + BaCl_2 \rightarrow \underset{\text{(Precipitate)}}{BaSO_4\downarrow} + 2NaCl$$

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is ________ ($FeO_3.XH_2O$)
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director, DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
   a) 1999 b) 1995
   c) 1991 d) 1987
   e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
   a) New Delhi, India
   b) Beijing, China
   c) Manila, Philippines
   d) Tokyo, Japan
   e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
   a) New Delhi
   b) Chennai c) Hyderabad
   d) Mumbai
   e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
   a) Rajnish Kumar
   b) Uday Kotak
   c) Shikha Sharma
   d) Chanda Kochha
   e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
   a) Central Govt.
   b) Company law Board
   c) High Court
   d) Supreme Court
   e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
   a) NABARD
   b) SEBI c) RBI
   d) Finance Ministry
   e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
   a) Securitization
   b) Factoring c) Forfaiting
   d) Bancassurance
   e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
   a) Limited Liability Partnership
   b) Private Ltd Co.
   c) Proprietorship firm
   d) JHF cannot join as a partner in a firm
   e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
   a) 3 years b) 4 years
   c) 5 years d) 6 years
   e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
    a) Asset Liability Maintenance
    b) Asset Liability Management
    c) Asset Liability Manipulation
    d) Asset Liability Maximization
    e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
    a) Mother b) Legal guardian
    c) Father d) Eldest brother
    e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
    a) CIBIL b) CRISIL
    c) ICRA d) ONICRA
    e) None of the above
13. Bank's Lien is:
    a) General lien b) Particular lien
    c) Contingent lien
    d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
    a) General Insurance Business (Nationalizations) Act, 1972
    b) Insurance Act, 1938
    c) Insurance Amendment Act, 2002
    d) IRDA Act, 1999
    e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
    a) ICICI Bank
    b) Vijaya bank
    c) Central bank
    d) Canara bank
    e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
    a) Subscriber b) State
    c) System d) Source
    e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
    a) 15 days b) 20 days
    c) 30 days d) 45 days
    e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
    a) 1956 b) 1968
    c) 1949 d) 1962
    e) 1971
19. What is the full form of 'MAT'?
    a) Maximum Alternate Tax
    b) Minimum Alternate Tax
    c) Maximum Alternate Time
    d) Minimum Alternate Time
    e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
    a) RBI b) NABARD
    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can now be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించే వారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

పూరించండి – జవాబు – Snowfall

అదరగొడుతున్నారు

★ జోరు తగ్గించని మాస్టర్లు
★ నేటితో ముగియనున్న 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు



లాంగ్‌జంప్‌లో విన్యాసం



సంధ్యా సూర్యుని సాక్షిగా పోల్‌వాల్ట్ జంప్ చేస్తున్న ఓ మాస్టర్ అథ్లెట్



200 మీటర్ల పరుగులో దూసుకెళ్తూ..

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఆటగాళ్లు రెండో రోజూ అదరగొట్టారు. తమకే సాధ్యమైన విన్యాసాలతో అలరించారు. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల మైదానం వేదికగా స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. శనివారం దాదాపు అన్ని వయో విభాగాల్లోని మేజర్ ఈవెంట్స్ పూర్తయ్యాయి. మిగిలిపోయిన ఈవెంట్స్‌ను ఆదివారం ఉదయం పూర్తిచేస్తారు. మధ్యాహ్నం రిలే పరుగుపందాలతో మూడు రోజుల స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు ముగియనున్నాయి. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర క్రీడల మంత్రి కొల్లు రవీంద్ర హాజరవుతారని నిర్వాహకులు, మాస్టర్స్ క్రీడాకారులు భావిస్తున్నారు.

కళకళలాడుతున్న క్రీడాప్రాంగణం..

రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన క్రీడాకారులతో ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానం కళకళలాడుతోంది. రంగురంగుల దుస్తులతో హాజరైన మాస్టర్స్‌తో, వీరి పోటీలను తిలకించేందుకు వస్తున్న యువత, విద్యార్థులతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. వే ఫౌండేషన్ సీఈఓ గంటా స్వామి పోటీలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన ఏర్పాట్లను చూస్తున్నారు.



పరుగులో దూసుకెళ్తున్న మహిళలు

చాంపియన్‌షిప్ రేసులో గుంటూరు, శ్రీకాకుళం

తొలిరోజుకు దీటుగా రెండోరోజు పలు జిల్లాల అథ్లెట్స్ మెరిశారు. 35, 40, 45, 50, 55, 60, 65, 70, 75, 80, 85, 90 వయో విభాగాల్లో అథ్లెటిక్స్ ఈవెంట్స్ ఉత్కంఠగా సాగుతున్నాయి. పరుగుపందాలు, జంప్స్, త్రోస్ విభాగాల్లో గుంటూరు, కృష్ణా, శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు జిల్లాల మాస్టర్స్ రాణిస్తున్నారు. పోల్‌వాల్ట్‌లో సిక్కోలు మాస్టర్లు సత్తాచాటుతున్నారు. ఇక 70 ఏళ్ల నుంచి పోటీల్లో వృద్ధ అథ్లెట్స్ చెమటోడ్చుతున్నారు. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా మహిళలూ అబ్బురపరుస్తున్నారు. చాంపియన్‌షిప్ టైటిల్ రేసులో గుంటూరు, శ్రీకాకుళం మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈ రెండు జిల్లాలకు కృష్ణా జిల్లా గట్టి పోటీనిస్తోంది.

పతకాలు అందజేస్తున్న నిర్వాహకులు..

ఇప్పటికే జరిగిన కొన్ని ఈవెంట్స్‌లో విజేతలుగా నిలిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన మాస్టర్స్‌కు ఎప్పటికప్పుడు ప తకాలు అందిస్తున్నారు. బంగారు, రజత, కాంస్య పతకాలను, ప్రశంసా పత్రాలను అందజేస్తున్నారు. హెచ్‌పీసీఎల్ ఈడీ (విశాఖ) ప్రసాద్ శర్మతోపాటు వే ఫౌండేషన్ సీఈఓ గంటా స్వామి పతకాలను అందించారు.



అడ్డంకులు దాటేస్తూ..



మేము సైతం అంటున్న సిక్కోలు గ్రామీణ మహిళలు

రాష్ట్ర ఫుట్‌బాల్ పోరులో సత్తాచాటిన సిక్కోలు



జిల్లా జట్టు సభ్యులతో ఫుట్‌బాల్ సంఘ అధ్యక్షులు కృష్ణమూర్తి, చిట్టి, కోచ్ మేనేజర్లు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర సీనియర్స్ ఫుట్‌బాల్ పోరులో సిక్కోలు క్రీడాకారులు సత్తా చాటారు. విశాఖపట్నంలోని పోలీస్ బ్యారక్స్‌లో ఈనెల 3 నుంచి 6 వరకు జరిగిన ఏపీ రాష్ట్ర సీనియర్స్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్స్‌లో ఆతిథ్య విశాఖతో జరిగిన ఉత్కంఠ పోరులో 0–1 తేడాతో ఓటమి పాలై రన్నరప్‌తో సరిపెట్టుకుంది. గత మూడేళ్లగా ఫుట్‌బాల్ టోర్నీల్లో రాణిస్తున్న జిల్లా క్రీడాకారులు మరోసారి సిక్కోలును ముందంజలో నిలిపారు. ఇదే టోర్నీలో మెరుగైన ఆటతీరుతో రాణించిన ఐదుగురు క్రీడాకారులు జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రా ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికయ్యారు. కె.రాకేష్, కె.నివాస్, ఎస్.అశ్విన్, ఎం.సంతోష్, కె.ప్రసాద్ ఎంపికైనవారిలో ఉన్నారు. టోర్నీని ముగించుకుని వచ్చిన జిల్లా సీనియర్స్ ఫుట్‌బాల్ జట్టును, కోచ్–మేనేజర్లు కె.నవీన్, కె.హరికృష్ణలను జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. అభినందన కార్యక్రమంలో ఆ సంఘ ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకటరమణ, కోశాధికారి అందవరపు రామారావు, ఉపాధ్యక్షులు చిన్నప్పారావు, నవీన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్స్‌కు సత్కారం

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాకు చెందిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెట్స్‌ను శనివారం సత్కరించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా జరుగుతున్న ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెట్స్ ఎండి కాసీంఖాన్, ఎండి రజియా, పాలకొండ అప్పారావు, పాలకొండ రత్నకుమారి, చల్లా జగదీష్‌ను, బీవీ రమణ సత్కరించారు. అలాగే గత ఏడాది చైనాతోపాటు సింగపూర్ వెళ్లిన వివిధ జిల్లా మాస్టర్ అథ్లెట్స్‌ను కూడా ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘానికి చేసిన సేవలను, జిల్లాకు దక్కిన కీర్తి ప్రతిష్టలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమం వే ఫౌండేషన్ సీఈఓ గంటా స్వామి, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ అధ్యక్షులు చాల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎండి కాసీంఖాన్, కార్యదర్శి రాంప్రసాద్, బొడ్డేపల్లి నారాయణరావు, జగదీష్, వాసుదేవాచారి, తదితరులు పాల్గొన్నారు.



సత్కారం అందుకుంటున్న పాలకొండ అప్పారావు, రత్నకుమారి జంట



50 వయో విభాగంలో బంగారు పతకం సాధించిన ఎం.కామయ్య

అంతర్జాతీయ కరాటే పోటీలకు శ్రీచరణ్ ఎంపిక

హిరమండలం: హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బొంగు శ్రీచరణ్ ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో అండర్ 14 విభాగంలో గెలుపొంది అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనట్లు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శిక్షకులు సింహాచలం తెలిపారు. అయితే ఆర్థిక సమస్యలతో శ్రీచరణ్ ఇబ్బంది పడుతున్నాడని, ఈ నెల 24, 25 తేదీల్లో శ్రీలంకలో జరిగే అతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అతనికి సాయపడాలని కోరారు. శ్రీచరణ్ తల్లిదండ్రులు పరశురాం, హేమలతలు చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిభావంతుడైన శ్రీచరణ్‌ను ప్రోత్సహిస్తే దేశానికి పతకాలు తీసుకువస్తాడని ఆయన కోరారు.



అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన శ్రీచరణ్

కంచమ్మను దర్శించుకొన్న ఏసీబీ డీఎస్పీ

కంచిలి: మండల కేంద్రంలో గల కంచమ్మ తల్లి అమ్మవారిని శనివారం అమరావతి ఏసీబీ డీఎస్పీ ఎస్.వెంకటవరప్రసాద్ దర్శించుకొన్నారు. ఆయనను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సగౌరవంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు స్థానిక ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.దామోదరం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు జగదీష్ పట్నాయక్, కేలాం ఈశ్వరరావు ఉన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు


ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.